
## 19 నుంచి 24 వరకు

# మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన




**- ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం**

**- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు హాజరు**

**అమరావతి, అక్టోబర్ 17(ఎల్లో సింగం):**

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ (Special Visits Program)లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్ కు ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. ఇందులో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19-24నడుమ ఆస్ట్రేలియాలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతోపాటు నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 19వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్ లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యాన న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఆస్ట్రేలియా స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్ తో కలిసి TAFE NSW Ultimo క్యాంపస్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు NSW పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు.

21వ తేదీన ఉదయం 8.30 గంటలకు పర్రమట్టలో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ (CIAR) ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. 11 గంటలకు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీ (WSU)ని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు న్యూసౌత్ వేల్స్ ఇన్నొవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్, స్కిల్స్, టెరిటరీ ఎడ్యుకేషన్ మంత్రి స్టీవ్ వాన్ తో సమావేశమవుతారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ యూనివర్సిటీని సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బ్రిస్బేన్ లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 3 గంటలకు క్వీన్స్ ల్యాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ లో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్ తో భేటీ అవుతారు.

23వ తేదీ ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్, ఎకనమిక్ గ్రోత్ అండ్ జాబ్స్ మంత్రి డానీ పియర్సన్ తో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు యర్రా వ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని సందర్శించి, అనంతరం ట్రెజరీ వైన్స్ ఎస్టేట్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషన్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు మెల్ బోర్న్ గ్రాండ్ హయత్ హోటల్ లో ఏఐబీసీ ఆధ్వర్యాన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్ ను సందర్శించి స్పోర్ట్స్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. 24వ తేదీ రాత్రి మెల్బోర్న్ నుంచి బయలుదేరి 25వ తేదీ రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

# గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం

## - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, అక్టోబర్ 17(ఎల్లో సింగం):**

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖపట్నంకు గూగుల్ ను తీసుకువచ్చి నవ్యంద్రాప్రదేశ్ ముఖచిత్రాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ, దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరింగిందిని, ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని, గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని, అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని, హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని, రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, ఇది రాష్ట్రాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# డైనమిక్ లీడర్ శబరి

## - ప్రధాని మోదీ ప్రశంసల జల్లు



**- శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భక్తి శ్రద్దలతో దర్శనం చేసుకున్న నీకు సంతోషమేనా శబరి అంటూ కితాబ్: మోదీ**

**- రాష్ట్రంలో గుడ్ వర్కర్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి: సీఎం చంద్రబాబు**

**నంద్యాల, అక్టోబర్ 17(ఎల్లో సింగం):**

కర్నూలులో సూపర్ జీ ఎస్టీ, సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ, శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం గురువారం వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో ఉదయం స్వాగతం సమయంలో, సాయంత్రం వీడ్కోలు సమయంలో శబరి... శబరి అంటూ ప్రత్యేకంగా పలకరింపుతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక ఆకర్షణగా విమానాశ్రయంలో నిలిచారు.

కర్నూలు పర్యటనలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ప్రధానమంత్రి కీ స్వాగతం పలికే సమయంలో రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, తదితర రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే లను, ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిచయం చేసే సమయంలో శబరి ఎక్కడ అంటుండగా ప్రధాని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోదీజీ మీరూ ఎలా ఉన్నారు అంటుండగా సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ అనగానే ప్రధాని మోడీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసు, ఆమె నన్ను పార్లమెంట్ లో పలుమార్లు శ్రీశైలం రమ్మని పిలిచారు. శబరి వల్లే నేను శ్రీశైలం వచ్చాను, శబరి మీకు నా ఆశీస్సులు అని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని దీవించారు.

శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం, శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ప్రశాంతంగా ధ్యానం చేసుకొని, కర్నూలు వద్ద సూపర్ జీ ఎస్టీ- సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ విజయవంతం అనంతరం ఢిల్లీకి తిరుగు ప్రయాణంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వీడ్కోలు పలికే సమయంలో మళ్ళీ ప్రధాని మోడీ శబరి ఎక్కడ అంటూ మంత్రుల తర్వాత నిలిచిన బైరెడ్డి శబరి వద్దకే చేతులు ఊపుతూ ప్రధాని వెళ్లి శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను భక్తి శ్రద్దలతో దర్శనం చేసుకున్నా, శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రంలో ప్రశాంతంగా ధ్యానం చేసుకున్నా నీకు సంతోషమేనా అంటుండగానే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఎంపీ బైరెడ్డి శబరి గుడ్ వర్కర్ అనగానే ప్రధానమంత్రి మోడీ నాకు తెలుసు, డైనమిక లీడర్ శబరి అంటూ భారత ప్రధానమంత్రి కితాబ్ ఇచ్చారు.

## జోగి రమేశ్, పేర్నినాని..

# అవినీతి, అక్రమాలకు, అరాచకాలకు నిలువెత్తు రూపం

### - గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఘాటు విమర్శలు

- నకిలీ మద్యం మౌనంపై జగన్ పాలన సూటిగా బహిరంగంగా ప్రశ్న
- కులం చెప్పుకునే అర్హత జోగికి లేదు
- జోగికి నియోజకవర్గ నిబద్ధత లేదు.. గెలిచిన చోట నిలదొక్కుకోలేరు
- బూతులతో మళ్లీ ప్రజల మీదే అపహాస్యం: టీడీపీ హెచ్చరిక
- గూగుల్ పెట్టుబడులపై బహిరంగ చర్చకు సిద్ధమా వైసీపీ?



**అమరావతి, అక్టోబర్ 17(ఎల్లో సింగం):** గత కొద్ది రోజులుగా వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తున్నాయని, ఆయన ప్రవర్తన సభ్యసమాజాన్ని అవమానపరుస్తోందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ – "15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడిని తండ్రి వయసున్న వారిగా గౌరవించాల్సింది పోయి, జోగి రమేష్ మాట్లాడుతున్న మాటలు అసభ్యకరంగా ఉన్నాయి.
రాజకీయ వ్యత్యాసాలు వేరే, మానవత్వం వేరే. అన్నం తింటున్నారో లేక గడ్డి తింటున్నారో అన్నంత స్థాయికి దిగజారడం, ఆయన నిరుపయోగమైన సంస్కారానికి నిదర్శనం" అన్నారు.
పదవుల కోసం గతంలో చంద్రబాబు ఇంటి వద్ద దాడులకు పాల్పడిన వ్యక్తికి మంత్రి పదవి రావడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. "ధైర్యం ఉంటే ఇప్పుడు ఆయన ఇంటి గేటు తాకి చూడండి" అంటూ సవాల్ విసిరారు. గత టీడీపీ పాలనలో జరిగిన నకిలీ మద్యం ఘటనలపై, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచారణ చేయకపోవడం, అదే తరహా నకిలీ మద్యం విక్రయాలు 2019–2024లో కొనసాగినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయం దాగి ఉందని ఆరోపించారు.
కొత్త కూటమి ప్రభుత్వం 'సురక్ష' యాప్‌ను ప్రవేశపెట్టి నకిలీ మద్యం వ్యాపారాన్ని అరికట్టడానికి క్రమబద్ధమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. జోగి రమేష్ తనపై కులం పేరుతో జరిగిన దాడులని చెప్పుకోవడం అనుచితమని, కులబాహిష్కరణలు రాజకీయంగా వర్తించవని ఆయన తేల్చిచెప్పారు. "గౌడ కులానికి నాయకుడు ఎవరు అన్నదానికి జవాబు సర్దార్ గౌతు లచ్చన్న ఆయన చేసిన త్యాగాల చరిత్రను తెలుసుకోకుండా, జోగి రమేష్ లాంటి వారు నేతలుగా చెప్పుకోవడం హాస్యాస్పదం" అని వ్యాఖ్యానించారు.
అదే సమయంలో, జడ్పీ చైర్మన్‌గా ఉన్న ఉప్పాల హారికను అవమానించడమే కాకుండా, ప్రోటోకాల్ ప్రకారం ఆమెను ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా చేస్తున్న తీరును ఆయన దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. ఒకే పార్టీకి చెందిన మహిళా నాయకురాలిని నిర్దాక్షిణ్యంగా అవమానించిన వ్యక్తి ఇప్పుడు కుల రాజకీయాలు మాట్లాడటం దారుణమన్నారు.
జోగి రమేష్ రాజకీయ జీవితం క్షణికమైందని, 2009లో పెడనలో గెలిచి 2014కి పారిపోయిన వారు 2019లో మళ్లీ మంత్రిగా మారారని, ఇప్పుడే నమ్మక సీటు గ్యారెంటీ లేనన్న భయంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండగా అహంకారంతో, బయటకు వచ్చాక కార్యకర్తల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు.
"జోగి రమేష్, పేర్నినాని వంటి వారు ప్రజలకే అవమానం అయ్యారు. వీధుల్లో అసభ్యంగా మాట్లాడి తెలుగు భాషను కలుషితం చేశారు. కృష్ణా జిల్లాకు ఉన్న గౌరవాన్ని దిగజార్చారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రజలు వీరి బూతు రాజకీయాల్ని సహించడంలేదు కనుకే, గత ఎన్నికల్లో 11 సీట్లకే వైసీపీ పరిమితమయ్యిందని, అదే దారి కొనసాగితే రాబోయే ఎన్నికల్లో ఆ సంఖ్యకూడా మిగలదని హెచ్చరించారు. గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థ ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిందంటే, దీని వెనుక ఎవరి పాలన ఉంది? అని బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ గారి సేవలను, పింగళి వెంకయ్య జాతీయ జెండా రూపకల్పనలో పాత్రను గుర్తు చేస్తూ, అలాంటి మహానుభావుల చరిత్రను మరిచే హక్కు జోగి రమేష్‌కు లేదన్నారు. చివరగా "ఇకనైనా బూతులు ఆపి భాషా సంస్కృతి కాపాడండి, లేకపోతే ప్రజలు మరోసారి గట్టి బుద్ధి చెప్తారు" అంటూ వ్యాఖ్యానించారు.

# పోలవరం నిర్వాసితులకు దీపావళి బహుమతి



- 16 నెలల్లో రూ.2,100 కోట్లు విడుదల
- చంద్రబాబు, పవన్, లోకేష్ నేతృత్వంలో పోలవరం అభివృద్ధి
- వైసీపీ నిర్లక్ష్యం, కూటమితో పుంజుకున్న పురోగతి
- 2027 డిసెంబర్‌కి పోలవరం పూర్తి లక్ష్యం
- ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

**అమరావతి, అక్టోబర్ 17(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం గత 16 నెలల్లో పోలవరం ప్రాజెక్టులో సాధించిన అద్భుత పురోగతిని ప్రజల ముందు ఉంచిందని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాసనసభలో చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా, కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తర్వాతే నిజమైన అభివృద్ధి మొదలైందని అన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో నిర్వాసితుల పునరావాసానికి ఒక్క రూపాయి ఖర్చు చేయని తీరును ప్రజలు గమనించారని, కేవలం 16 నెలలలోనే కూటమి ప్రభుత్వం రెండు విడతల్లో రూ. 2,100 కోట్లు విడుదల చేసి, దీపావళి కానుకగా బాధితులకు న్యాయం చేసింది. ప్రాజెక్టు నిర్మాణ నిధుల కోసం కేంద్రం నుండి రూ. 12,157 కోట్లు పొందడం కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక విజయమని తెలిపారు.
2014–2019 మధ్య చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో 72% పూర్తయిన పోలవరం ప్రాజెక్టును, వైఎస్సార్సీపీ ప్రభుత్వం దురుద్దేశపూరితంగా నిలిపివేసి కేవలం 2% మాత్రమే పూర్తి చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు వేగవంతం చేసి, ప్రస్తుతం ప్రాజెక్టు 86% మేరకు పూర్తయిందన్నారు. గతంలో విరమించిన ఎడమ కాలువ పనులను రూ.1,200 కోట్లతో పునఃప్రారంభించడంతో పాటు, కుడికాలువ సామర్థ్యాన్ని 22,000 క్యూసెక్కులకు పెంచిన విషయాన్ని హైలైట్ చేశారు. డయాఫ్రమ్ వాల్‌ను రూ. 990 కోట్లతో పునర్నిర్మిస్తుండటం, అంతర్జాతీయ నిపుణుల ప్రశంసలు పొందటం కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.
వైఎస్సార్సీపీ హయాంలో 'రివర్స్ టెండరింగ్' పేరుతో పనులను నిలిపివేసి, ప్రాజెక్టుకు తీవ్ర నష్టాన్ని కలిగించారని, ఈ చర్యల వెనుక చంద్రబాబు గారికి క్రెడిట్ పోవకుండా చేయాలన్న స్వార్థం ఉందని పేర్కొన్నారు. అంతేకాక, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ నిర్లక్ష్యానికి గురై, అన్నమయ్య ప్రాజెక్టు గేట్లను ఎత్తకుండా ముంచిన తీరుతో 42 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇక తుంగభద్ర, పులిచింతల వంటి ప్రాజెక్టులు కనీస నిర్వహణ లేకుండా నష్టపోయాయని తెలిపారు.
పోలవరం పూర్తి, అమరావతి అభివృద్ధి, పెట్టుబడుల హరిత జలధి – ఇవన్నీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ కలలలో భాగమని వివరించారు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉపాధి అవకాశాల లక్ష్యాన్ని సాధించేందుకు కృషి కొనసాగుతుందని, ప్రజలకు విశ్వాసం కలిగిందని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఇది ఆరంభం మాత్రమేనని, దీని తర్వాత మరెన్నో అద్భుత ప్రగతిని ప్రజలు చూడబోతున్నారని తెలిపారు.

# జోగి రమేష్‌కి ప్రజల గుణపాఠం!

- ❑ అవినీతి పాలనకు ప్రజల తీర్పే సమాధానం
- ❑ నకిలీ మద్యం కేసులో జోగి పాత్ర స్పష్టంగా బయటపడి
- ❑ కుల రాజకీయాల వెనుక దాక్కొనే ప్రయత్నం ఫెయిలయ్యింది
- ❑ పెడన నుంచి పారిపోయిన నేతకు ప్రజలు చెంపదెబ్బ
- ❑ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి, అక్టోబర్ 17(ఎల్లో సింగం):** మాజీ మంత్రి జోగి రమేష్ వ్యవహారశైలిపై తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "జోగి రమేష్ పేరు వినగానే పెడన నియోజకవర్గ ప్రజలకు నెమ్మదిగా భయంగా అనిపించే రోజులు ఉండేవి. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కాలంలో అభివృద్ధికి బదులు – ప్రజల మీద పన్నులుగా, లంచాలుగా, బెదిరింపులుగా భారం మోపారు" అని ఆరోపించారు.
జోగి రమేష్ పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను ప్రాంతాల్లో చెరువులు తవ్వాలంటే రైతుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేశారని, మట్టి అక్రమంగా తరలించి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు దోచుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి 'జోగి ట్యాక్స్' పేరిట చిన్న రైతుల నుంచే కాదు – యువతపై అక్రమ కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు. "టోల్ గేట్ వద్ద నిలిపినందుకే యువకుడు జైలు పాలయ్యాడు, మీటింగ్‌లో బండిపై కూర్చున్నాడని ఇంకొకరిని అరెస్టు చేశారు. జింజర్ గ్రామంలో యువకుడి అక్రమ అరెస్టుపై ఆగ్రహించిన గ్రామస్తులు జోగి వెళ్లే దారి అడ్డగించిన సందర్భాన్ని ప్రజలు మర్చిపోలేరు" అని గుర్తుచేశారు.
పెడనలో తిరస్కరణ ఎదురైన జోగి రమేష్, ప్రజల కోపానికి భయపడి పెనమలూరు పారిపోయి పోటీ చేసి, ఓటమిని మూటగట్టుకొని మళ్లీ మైలవరంలో డ్రామాలు మొదలుపెట్టారని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో జనార్దన్‌రావు వాంగ్మూలం ద్వారా, ఈ స్కాం వెనుక జోగి రమేష్ ప్రమేయం స్పష్టమవుతోందని, అతనికీ సముచిత శిక్ష తప్పదని హెచ్చరించారు. "ఈ మొత్తం నకిలీ మద్యం వ్యవహారం గత వైఎస్సార్‌సీపీ హయాంలోనే మొదలైంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అది ఆగిపోయింది. కానీ ఇప్పుడు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి జోగి రమేష్ ఈ వ్యవహారాన్ని రెచ్చగొడుతున్నారు" అని తెలిపారు.
కుల రాజకీయాలను ఆయుధంగా మార్చుకోవడం తగదు అని హెచ్చరించిన కాగిత కృష్ణ ప్రసాద్, "గౌడ కులం బలమైన సామాజిక స్థంభం. గతంలో గౌడ సంఘాలు జోగిని ప్రశ్నించినప్పుడు ఆయన 'కులాల కూడు పెడతాయా?' అన్న రాతబుద్ధి మాటలు మాట్లాడారు. ఇప్పుడు మళ్లీ తాను బీసీని, గౌడనీ అంటూ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కులంపై వేసే మచ్చ" అని ఆవేదన వ్యక్తం చేశారు.
"పెడన నియోజకవర్గ ప్రజలు ఆయనను టెర్రరిస్ట్‌లా చూస్తున్నారు. నియోజకవర్గంలో అడుగుపెట్టలేని పరిస్థితిలో పక్క జిల్లాలకు పారిపోయి, అరాచక వ్యాఖ్యలతో మీడియా మభ్యపెడుతున్నారు" అని ఘాటుగా విమర్శించారు. "ఇకనైనా జోగి రమేష్ తన తప్పులను గ్రహించి ప్రజల క్షమాపణ కోరాలి. లేకపోతే అధికార దర్యాప్తుతో సహా ఆయన జైలుకు వెళ్లడం ఖాయం" అని స్పష్టం చేశారు.

# తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

## తితిదే ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం ను మంజూరు చేయండి



తిరుమల (ఎల్లో సింగం)
కార్యనిర్వహణాధికారి, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సవినయంగా విన్నవించుకోవడం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ,2025 అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిగినది. ఈ నిరంతర కృషి ఫలితంగా ఈ 2025 వ సంవత్సరం శ్రీవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టిన తితిదే కార్యనిర్వహణాధికారి, తితిదే ఇచ్చిన ఆదేశాల మేరకు ఉన్నతాధికారుల మొదలుకుని కింది స్థాయి ఉద్యోగుల వరకు రాత్రనకా పగలనక శ్రమించి తిరుమలరాయుని నివాసమైన వెంకటగిరులని అందంగా ముస్తాబు చేసి, వివిధరకాల విద్యుత్తు దీపాలతో, వివిధరకాలైన పుష్పాలతో అలంకరించి వీక్షించే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, ఆనందాన్ని పంచిపెట్టడంలో, పరిసరాలని శుభ్రంగా ఉంచుటలో ప్రతి ఉద్యోగి అనుక్షణం శ్రమించారు.అంతేకాక వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనానికై వేచివున్న భక్తులకు శ్రీవారి వాహన సేవలను తిలకించుటకు నాలుగు మాడా వీధులలో నిరీక్షించే భక్తులకు నిరంతరం ఆహారం, పాలు, మజ్జిగ, నీరు సరఫరా చేస్తూ భక్తులకు మెరుగైన సేవలందించటంలో ఉద్యోగస్తులు సఫలీకృతులైనారు.

ఈ శుభ సందర్భంగా,రాజుల కాలం నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయిన తరువాత సిబ్బందికి బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వడం ఆనవాయితి. పూర్వం కాలం నుండి ఉన్నటువంటి ఈ ఆనవాయితిని, సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయిన తరువాత తితిదే ఉద్యోగులకు శ్రీవారి బ్రహ్మోత్సవ బహుమానమును పెంచుతూ ఇవ్వడం జరుగుతున్నది. గత సంవత్సరం బ్రహ్మోత్సవ బహుమానం Rs.15,400/- ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం తితిదే ఉద్యోగులకు గౌరవార్థం ఆనవాయితీగా బహుకరించే శ్రీవారి బ్రహ్మోత్సవ బహుమానం ను Rs.15,400/- నుండి Rs.18000/- వరకు పెంచి ఉద్యోగులకు మంజూరు చేయవలసిందిగా కోరుకుంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసినదిగా విజ్ఞప్తిని సమర్పించుకుంటున్నాము. చిర్ల కిరణ్ అధ్యక్షులు, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

## గూగుల్ రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకరణం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



తిరుపతి (ఎల్లో సింగం)
గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, (ఎ,పి) గ్రీన్ బ్యూటిషన్ కార్పొరేషన్ చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మయంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హై ఎస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్ గా నిలుస్తుంది.యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరోవైపు మంత్రివర్యులు నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు.12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి శ్రీ నారా లోకేష్ కృషి అభినందనీయం. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ ఐను సాధించడం ఇదే తొలిసారి.హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్గా మారనుంది.అభివృద్ధి వికేంద్రీకరణను ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్గా మారనుంది.అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది.ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుంది. గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం.ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుంది.ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయి.వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్క్ ను అంతర్జాతీయ నెట్వర్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుంది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుంది.

ఈ హబ్ లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయి.దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం.

# ధరలు పేలుతున్నాయ్....

## చుక్కలనంటుతున్న బాణాసంచా రేట్లు

**-జీఎస్టీని సాకుగా చూపుతున్న వ్యాపారులు**

**-తెల్ల కాగితాలే రశీదులు**

**-తయారీ, విక్రయ కేంద్రాల వద్ద కానరాని నిబంధనలు**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
దీపావళి సమీపిస్తుండటంతో జిల్లాలో బాణాసంచా విక్రయాలు ఊపందుకున్నాయి. అయితే వ్యాపారులు జీఎస్టీని సాకుగా చూపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో టపాసుల ధరలు పేలుతున్నాయి. సామాన్యులకు అందనంత స్థాయిలో తారాజువ్వల్లా దూసుకుపోతున్నాయి, రూ.2వేలు తీసుకువెళ్ళితే తప్ప సామాగ్రి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ఏడాది లక్ష్మీబాంబుల కట్ట (10) రూ.200 ఉండగా ఈ ఏడాది రూ. 600 పలుకుతుంది. బ్రాండెడ్ క్రాకర్లు విక్రయించడం లేదు. తక్కువ నాణ్యతకు చెందిన రకాలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క బాక్సు రూ.400 వరకు పలుకుతుంది. వాస్తవానికి బాణాసంచా విక్రయాలకు సంబంధించి లైసెన్స్ నెంబర్, టిన్ నెంబర్ తో ఉన్న రసీదు పై బిల్లులు ఇవ్వాలి, కానీ తెల్ల కాగితంపై బిల్లు రాసి కొనుగోలుదారులకు ఇస్తున్నారు. లైసెన్స్ దుకాణాల ద్వారా రూ. 50 కోట్ల వరకు అమ్మకాలు సాగుతాయి. ఈ లెక్కన ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇకనైనా జిల్లా యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**నిబంధనలకు విరుద్ధంగా షాపులు**

జిల్లాలో ముగ్గురికి మాత్రమే బాణాసంచా శాశ్వత లైసెన్స్ ఉంది. వీరు తప్ప ఎవరూ అమ్మకాలు సాగించేందుకు వీలులేదు, కానీ, తాత్కాలిక షాపులు పేరిట అధికారులు అనుమతులు మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే వందలాది షాపులకు అనుమతులు ఇవ్వడంతో వారు ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు. వీరు రెండు రోజులపాటు మందు గుండు విక్రయించుకోవచ్చు. అయితే, జనావాసాల మధ్య, జాతీయ రహదారుల చెంతనే తాత్కాలిక షాపులు ఏర్పాటు చేస్తుండడంపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. విజయనగరం కె.ఎల్ పురంలో షాపులను దూరంగా ఉంచాలని స్థానికులు కోరిన ఫలితం లేకపోయింది.

26వ నెంబరు జాతీయ రహదారికి ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇది కూడా ఇబ్బందికరమే. బాణాసంచా తయారీ. విక్రయ కేంద్రాల వద్ద అసలు నిబంధనలు పాటించడం లేదన్న విమర్శ ఉంది. తయారీ కేంద్రాలు బలంగా ఉండాలి. మంటలు చెలరేగితే ఆర్పేలా సంబంధిత పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి. 25 వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఒక సంపు నిర్మించుకోవాలి. డీజిల్. ఇంజన్. కార్బన్ డయాక్సైడ్ గ్యాస్ సిలిండర్లు. పొడి ఇసుకను బకెట్లలో నింపి ఉంచాలి. 15 కిలోలకు మించి మందు గుండు సామాగ్రి. నలుగురికి మించి కూలీలు ఉండకూడదు. అయితే ఇవెక్కడ తయారీ కేంద్రాలు, విక్రయ కేంద్రాల వద్ద ఒక కనిపించడం లేదు.

**12 మంది వ్యాపారులపై కేసులు**

బాణాసంచా విక్రయాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా షాపులను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో విజయనగరం తహసీల్దార్ కూర్మనాథ్ బాణా సంచా తయారీ, విక్రయ కేంద్రాల ను తనిఖీలు చేశారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు వ్యాపారులు భీమా విధిగా కట్టాలి, కానీ ఈ నిబంధన పాటించని 12 మంది వ్యాపారులపై అధికారులు కేసులు నమోదు చేశారు.

**నిబంధనలు పాటించాల్సిందే**

జిల్లాలో బాణాసంచా విక్రయాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడితే వ్యాపారులపై చర్యలు తప్పవు. కచ్చితంగా ధరలు అనుగుణంగానే విక్రయించాలి. తప్పకుండా రసీదులు ఇవ్వాలి. తయారీ, విక్రయ కేంద్రాల వద్ద నిబంధనలో పాటించాలని జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి సూచించారు.





# సంక్షేమ వసతిగృహాలు మెరుగుపడాలి

## వార్డెన్లు మరింత బాధ్యతాయుతంగా పనిచేయండి

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



విజయనగరం, (ఎల్లో సింగం)
సంక్షేమ వసతిగృహాలు, గురుకుల పాఠశాలలు మెరుగు పర్చాలని, అన్నిరకాల వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. సంక్షేమాధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. పరిశుభ్ర వాతావరణం, సురక్షిత త్రాగునీరు, మెనూ ప్రకారం రుచికరమైన ఆహార పదార్థాలు, కనీస వసతులతోపాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేవిధంగా విద్యను అందించాలని సూచించారు. ప్రతీఒక్కరూ శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమం, బిసి సంక్షేమం, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, స్త్రీశిశు సంక్షేమం, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు తదితర శాఖల ఉన్నతాధికారులు, వసతిగృహాల సంక్షేమాధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వసతిగృహాల సంఖ్య, విద్యార్థులు, హాస్టళ్ల పరిస్థితులు, సమస్యలు, కావాల్సిన వసతులపై వసతిగృహాల సంక్షేమాధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వసతిగృహాల సంఖ్య, విద్యార్థులు, హాస్టళ్ల పరిస్థితులు, సమస్యలు, కావాల్సిన వసతులపై శాఖలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో శుభ్రత, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చక్కని ఆహారాన్ని అందించడం, చదువు చెప్పించడంతోపాటు, వారికి కెరీర్ కౌన్సిలింగ్ నిర్వహించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి ఆరోగ్య తనిఖీలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని చెప్పారు. హాస్టళ్లలో వసతులను మెరుగపర్చాలని, నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడంతోపాటు, స్థానికంగా దాతలు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల సహకారంతో ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ఇతర చిన్నచిన్న వసతులను సమకూర్చాలని సూచించారు. మరుగుదొడ్లు లేనిచోట్ల స్వచ్ఛభారత్ మిషన్ కి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఉత్తీర్ణతా శాతం పెంచాలని ఆదేశించారు. సరుకులను వృథా చేయవద్దని, ఏ నెలకి ఎంత అవసరమైతే అంతే తీసుకోవాలని స్పష్టం చేశారు. శిశు గృహ, బాల సదన్‌లు, చిన్నపిల్లల హాస్టళ్లపై మరింత శ్రద్ధ చూపించాలన్నారు. అనాథపిల్లలపట్ల ఆప్యాయత, అనురాగం ప్రదర్శించాలన్నారు. సంక్షేమ వసతిగృహాలు, చిల్డ్రన్ హోమ్స్, అంగన్‌వాడీ కేంద్రాలను త్వరలో జిల్లా వ్యాప్తంగా తనిఖీ చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో బాలల సంరక్షణ కమిటి జిల్లా ఛైర్‌పర్సన్ హిమబిందు, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి వెంకటేశ్వర్రావు, డిబిసిడబ్ల్యూఓ జ్యోతిశ్రీ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి ఆశయ్య, ఐసిడిఎస్ పిడి టి.విమల, డిఈఓ మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష పిఓ డాక్టర్ రామారావు, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ ఊర్లో గు(బ)డి ఆవశ్యం

- ఆధ్యాత్మిక చింతన పెంచాలి
- కుల వృత్తులను ప్రోత్సహించాలి
- కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి వెల్లడి



తిరుపతి (ఎల్లో సింగం)
భారతదేశ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంలో భాగంగా ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఊర్లో గుడి, బడి నిత్యం ఆవశ్యమని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి వెల్లడించారు. స్థానిక సూరపరాజుపల్లిలో శ్రీ రామాలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషన చేశారు. రామాలయంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. విజయేంద్ర సరస్వతి స్వామి వాళ్ళ బృందానికి ఆలయ ధర్మకర్త సురపురాజు శివరామరాజు, కేటీ రామరాజులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శివరామరాజు గృహంలో స్థానిక భక్తులతో స్వామీజీ పేరుపేరునా పలకరించి ముచ్చటించారు. అనంతరం భక్తులకు పలు సూచనలు చేశారు ప్రతి ఊర్లో ఆలయాలను అనంతరం భక్తులకు పలు సూచనలు చేశారు ప్రతి ఊర్లో ఆలయాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఆలయ నిర్వహణకు ఎవరూ లేరనే భావన వదిలేయాలని అది భగవంతుడే చూసుకుంటాడని తెలిపారు. కుల వృత్తులను ప్రోత్సహించి వారికి ఆదాయ మార్గాలను చూపించి, సాంకేతిక పరిజ్ఞాన పెరుగుతున్న నేటి తరుణంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కర్మాగారాలను ఏర్పాటు చేయాలన్నారు. బాల్య దశలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించే దిశగా పెద్దలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వగ్రామంలో ఆలయ నిర్మాణానికి సిద్ధపడిన శివరామరాజును అభినందించారు. ఇలాంటి ఆలయాల ప్రారంభోత్సవాలకు టీటీడీ లాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రగతి పదంలో నడుస్తున్న పీఠాలు ముందుకు రావాలన్నారు. ఈ మహా కుంభాభిషేక కార్యక్రమంలో సురపరాజ శివరామరాజు, కొండూరు తులసీరామరాజు కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, శివరాజు, చెంగల్ రాజు( బిజెపి), మాధవ రాజు, వ్యూహ లక్ష్మీదేవి ఆలయ ధర్మకర్త మాసి కృష్ణమూర్తి, నారాయణ బాబు రాజు, నాగేశ్వరరాజు, సుసివ్, సుజాత, సుషివ్, సుషిత, సుబ్బరాజు, విజయమ్మ, సునీల్, అనిల్,శిరీష, మయూరి, స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యల శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.



అగ్రిగోల్డ్ భూముల కబ్జా, బూడిద కుంభకోణంలాంటి ఎన్నో నేరాల ఆరోపణలు ఉన్న వైసీపీ నేత జోగి రమేష్..వైసీపీ హయాంలో చంద్రబాబు గారి ఇంటి మీద దాడి చేసి జగన్ మెప్పు పొంది మంత్రి పదవి కొట్టేసాడు. ఇప్పుడు అదే జగన్ మెప్పు కోసం నకిలీ మద్యం తయారు చేయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కూటమి ప్రభుత్వం పై కుట్ర పన్నాడు. అటువంటి నేరస్తుడిని కఠినంగా శిక్షించాలని పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు పేర్కొన్నారు

# దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే



విజయవాడ, (ఎల్లో సింగం)
దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహనతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం దేవినేని గాంధీ పురం, శాంతి నగర్ ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా ఆంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వరరావు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీల బంద్ కు సంఘీభావం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

విజయవాడ,(ఎల్లో సింగం)
తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేపట్టిన బందుకు ఆంధ్రప్రదేశ్లోని బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల తరఫున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు కే రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేపట్టిన బందుకు ఏపీలోని బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు తరఫున సంఘీభావం ప్రకటిస్తున్నాం. ఈ బందుకు సంఘీభావం ప్రకటిస్తూ ఈనెల 18వ తేదీన మచిలీపట్నంలో బీసీ సంఘాలతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం జనగణంలో కులగనను చేపట్టడమే కాకుండా, బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. ఆయా బిల్లులను తెలంగాణ గవర్నర్ ఇప్పటికీ ఆమోదించకపోవడం విచారకరం.

# సిఐఎల్, ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణపై సమావేశం

## కొత్తగూడెం సింగరేణి జిఎం షాలెం రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాకు నిర్ణయించడమైనది అందులో భాగంగా తేదీ. 17.10.2025 (శుక్రవారం) న కొత్తగూడెం ఏరియా జనరల్ సింగరేణి మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జిఎం ఛాంబర్ నందు కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్ మరియు స్పోర్ట్స్ అధికారులు, కొత్తగూడెం ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణ మన కొత్తగూడెం ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ నందు నిర్వహించుటకు అనుమతులు ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బలరాం, ఐఆర్ఎస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో కూల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి మరియు కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము మరియు ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి ఎటువంటి లోటు పాటలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు కార్పొరేట్ నుండి ఎజిఎం (పర్సనల్) కే.నారాయణరావు, డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, డిజిఎం (ఈ అండ్ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టోఫర్, డివైపిఎంలు జి హరీష్,



సునీల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసీ పాస్నెట్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా పీసీపీఎండీ యాక్ట్ క్రింద నమోదు చేసుకోవాలీ

## డా. జయలక్ష్మీ డీఎం హెచ్ ఓ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికా%ష%రి డా. ఎస్. జయలక్ష్మీ ఆదేశానుసారం, జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లాబొరేటరీల ప్రతినిధులకు ఐహీప్ ఆన్లైన్ పోర్టల్ పై శిక్షణ తరగతులు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో డా. జయలక్ష్మీ డీఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఐహిప్ ఐ పి వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు. ఐహిప్ ఐ పీ లో ఫార్మ్'ఎల్'పి వివరాలను ప్రతిరోజూ ఆన్లైన్‌లో నమోదు చేయాలని, కేసులు లేనట్లయితే నిల్ రిపోర్ట్ సమర్పించాల్సిందిగా సూచించారు. లేని యెడల క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని దీని ద్వారా జిల్లాలో ఏ ఏ ప్రాంతాల్లో వ్యాధులు ఉద్భవిస్తున్నాయో తెలుసుకుని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అలాగే, క్లీనికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ ప్రకారం ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ లాబొరేటరీ తప్పనిసరిగా నమోదు చేసుకొని, ఆ సర్టిఫికెట్లు రేట్ల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. ఎంటీపీ గైడులైన్స్ ప్రకారం గైనకాలజిస్ట్‌లతో మాత్రమే ఎంటిపి చేయాలని, అన్ని




స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా పీసీపీఎండీ యాక్ట్ క్రింద నమోదు చేసుకోవాలని సూచించారు. రోగుల కోసం మేల్%డ% ఫిమేల్ టాయిలెట్స్ , తదితర అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. సైదులు అడిషనల్ డీఎం హెచ్ ఓ మాట్లాడుతూ, గైడ్లైన్స్ ప్రకారం అన్ని ఫెసిలిటీలకు సంబంధించిన రిజిస్టర్స్ పూర్తి స్థాయిలో మెయింటైన్ చేయాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డా. పుల్లారెడ్డి , ఐడీఎస్పీ ఇమ్మాన్యుయేల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి చూపును కాపాడుకోవడానికి సరైన పోషకాహారం తీసుకో వాలి

## స్క్రీన్ సమయాన్ని తగ్గించడం, సరైన లైటింగ్‌లో పనిచేయడం వంటివి ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలి

## ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడం ద్వారా మన కంటి చూపులో సమస్యలు త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ కంటి చూపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీలైనంత తక్కువగా మొబైల్ ఫోన్ వాడుతూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించినట్లుగా పరీక్షలు చేయించుకుని కంటి చూపు లోపాలు లేకుండా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగ్గా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీసు




అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్, డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ గారితో పాటు ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు మరియు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

మచిలీపట్నం, ఎల్లో సింగం

ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి పలువురు ఉద్యోగుల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఉద్యోగులు విన్నవించిన వివిధ సమస్యలను ఆయన ఓపిగ్గా ఆలకించి పరిష్కారంపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో మొత్తం 5 దరఖాస్తులు రాగా, వాటిని వాటిని సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని సూచించారు.



# పారదర్శకంగా జిల్లా అధ్యక్షుల ఎన్నిక

## గోషామహల్ నియోజకవర్గ సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశంలో నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. జిల్లా అధ్యక్షుల ఎన్నిక పారదర్శకంగా జరుగుతుందని, పార్టీ నాయకులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాగా సీతారాములు స్పష్టం చేశారు. గాంధీభవన్ లో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింహ గోయల్, టీపీసీసీ అబ్జర్వర్స్ సంగమేశ్వర్, చంద్రశేఖర్, కంటెస్టేడ్ ఎమ్మెల్యే క్యాండెట్ సునీతా రావు లతో కలిసి పాల్గొన్న సీతారాములు ముఖ్యనాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు డీసీసీ అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడి నియామకంపై ఏఐసీసీ, టీపీసీసీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. అదేవిధంగా కోసం కష్టపడేవారికి ఎలాంటి అన్యాయం జరుగదని స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయమే తుది నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ, ఓబీసీ, మహిళా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని గుర్తించడంతోపాటు సమర్థులైన నాయకులను ఎంపిక చేస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించి అందరి అభిప్రాయాలను సేకరించడంతోపాటు అభ్యంతరాలను కూడా పరిశీలిస్తామన్నారు.

# నేడు జరగబోయే తెలంగాణ బందులో ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలి

## బి ఆర్ఎస్. పార్టీ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



బీసీలకు 42 %శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, తొలి తెలంగాణ. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పిలుపుమేరకు కొత్తగూడెం నియోజకవర్గం లోని ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అందరూ తప్పకుండా ఈరోజు జరగబోవు తెలంగాణ రాష్ట్ర బందులో బిఆర్ఎస్ పార్టీ తరపున పాల్గొని బంద్ ను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను.

# 42 శాతం బిసి రిజర్వేషన్ను పార్లమెంట్లో పెట్టి బిల్లును ఆమోదించాలి

## నేడు జరిగే బంద్ ఫర్ జస్టిస్ రాష్ట్ర బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ దాదా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడి బీసీ ఐక్య కార్యచరణ కమిటీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని.. అందులో భాగంగా కొత్తగూడెంలో బస్టాండ్ సెంటర్ ముందు అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాస్తారోకో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించిన ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు, బిజెపి కులతత్వ మనోవాద పార్టీ అయినందున కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని మనోధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు రావాల్సిన హక్కులన్నిటిని కాలరాస్తుందని ధ్వజమెత్తారు బీసీల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిపై చేయవచ్చని తమిళనాడులో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును




పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నము చేయలేదన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, చంద్రగిరి ప్రసాద్, రసూల్ పాషా, రణధీర్, జావిద్,రాకేష్, రౌతు సురేష్, శివ, విజయ్ కాంత్, శ్రీకాంత్, వెంకట్, సోహెల్, అమన్, బాలు, సంజయ్, అభినయ్, చంటి గఫర్ తదితరులు పాల్గొన్నారు....

## ఎంపీ వద్దిరాజు రాష్ట్ర బంద్ను విజయవంతం చేయాల్సిందిగా బీసీలకు పిలుపు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.బీసీ రిజర్వేషన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వతేదీన (శనివారం)జరుపతలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ బీసీల ఓట్లు దండుకుని కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు.కాంగ్రెస్ 140 ఏళ్ల చరిత్రంతా కూడా మోసపూరితం,ద్రోహపూరితం అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఉమ్మడి రాష్ట్రంలో అవకాశాలు ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ ఏ బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేయకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మొండి చెయ్యి చూపుతున్నారని కాంగ్రెస్ నేతల వైఖరిని ఆయన నిలదీశారు.పార్లమెంటులో చట్టం చేయడం, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చడం ద్వారానే 42% రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతూ వస్తున్నదన్నారు.మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వకుండా,ఇచ్చిన హామీ మేరకు వార్షిక బడ్జెట్ లో 20వేల కోట్లు కేటాయించకుండా, రిజర్వేషన్స్ పెంచకుండా కాంగ్రెస్ పాలకులు చేస్తున్న మోసాన్ని సబ్బండ వర్గాలు గుర్తించాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాలలో సముచిత గౌరవం లభించిందన్నారు.తనతో పాటు మరో నలుగురు బీసీ నాయకులు కే.కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్,బడుగుల లింగయ్య యాదవ్ లను పెద్దల సభ రాజ్యసభకు పంపి చాలని పేర్కొన్నారు.తెలంగాణ మొట్టమొదటి అసెంబ్లీ స్పీకర్ గా




మధుసూదనాచారి, కౌన్సిల్ చైర్మన్ గా స్వామి గౌడ్, హైదరాబాద్ మహా నగరానికి మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మీలను నియమించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.అలాగే,మహిళలతో పాటు బీసీలకు చట్టసభల్లో 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని ఆయన వివరించారు.రిజర్వేషన్స్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని,పార్టీల పరమైన రిజర్వేషన్లు బీసీలకు ఆమోదయోగ్యం కాదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు.రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో కాంగ్రెస్ చేసిన, చేస్తున్న మోసాలను ఎండగడుతూ, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం జరుప తలపెట్టిన రాష్ట్ర బంద్ లో భాగస్వాములై విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపులతో పాటు సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు.ఈ బంద్ కు సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా ఆర్టీసీ కార్మికులు,విద్యా సంస్థలు, ఉద్యోగులు,వ్యాపారస్తులు, సినిమా టాకీసుల యాజమాన్యాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## రామవరం నాగయ్యగడ్డ లో గార్మి షరీఫ్ ఉత్సవం

### కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

రామవరం నాగయ్యగడ్డలో ఎండి మజీద్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జరిగిన గార్మి షరీఫ్ ఉత్సవంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని, వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గార్మి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న నాగయ్య గడ్డ వాసులకి ప్రోగ్రాం ఆర్గనైజ్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఈ యొక్క గార్వి షరీఫ్ ను నిర్వహించుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రామవరం నాగయ్య గడ్డ ముస్లిం సోదరులు, అలాగే నాయకులు కార్యకర్తలు నాగయ్య గడ్డ ప్రాంత ప్రజలు భారీ ఎత్తున గార్మి షరీఫ్ ఉత్సవంలో పాల్గొని, అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు

## కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్ ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ శ్రేణులు కదలి రావాలని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ రూపుదిద్దిందని. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తీర్మానించిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనిని వ్యతిరేకించిందని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఈ నెల 18వ తేదీన తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిందని పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మద్దతు ప్రకటించారని కొత్తగూడెం నియోజకవర్గంలోని



కాంగ్రెస్ శ్రేణులు బంద్ ను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్వాల అన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు, ఉండేటి శాంతి వర్ధన్,ఎస్.కె చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను,ఎస్.కె గద్దర్ భాషా,కటుకూరి శేఖర్ బాబు,బట్టు ప్రవీణ్, బట్టు వీరు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్



దొరవారిసత్రం మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం భూమిని కేటాయింపు చేసే ప్రక్రియలో సూళ్ళూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ శుక్రవారం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను కలసి కోరడమైనది. ఈ సందర్భంగా ఆకుతోట రమేష్ మాట్లాడుతూ దొరవారిసత్రం మండలం, యెకోలు గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థాపనకు సంబంధించి భూమి బదిలీ సర్వే నం.61-1బి 1లో 2.89 ఎకరాలు, సర్వే నం.61-2లో 0.11 ఎకరాలు (మొత్తం 3.00 ఎకరాలు) భూమిని వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థాపన కోసం బదిలీ చేయుట విషయమై ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి ఆ ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**-ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు**

**-పోలవరం నిర్వాసితులకు ముందస్తు గా దీపావళి పండుగ**

**-రాష్ట్ర ప్రభుత్వంరూ 1,100 కోట్ల పరిహారం చెల్లింపుతో నిర్వాసితుల్లో అనందం**

ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎల్లో సింగం

బర్రింకలపాడు/జీలుగుమిల్లి. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ముందస్తు దీపావళి పండుగ వచ్చిందని వారి సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశు ద్ధితో పనిచేస్తున్నాయని పోలవరం శాసనసభ్యులు చెర్రీ బాలరాజు అన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా రూ: 1,100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తమ బ్యాంకు ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అయిన విషయం తెలుసుకుని, కృతజ్ఞతలు తెలియచేస్తూ కుక్కునూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎమ్మెల్యే కి ఫోన్ చేయగా ఆయన స్పందించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో. నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఈ దీపావళి పండుగ ముందు తాజాగా మరో రూ: 1,100 కోట్లు విడుదల చేయటం నిర్వాసితుల కుటుంబాల్లో ఆనందాన్ని, వెలుగులను నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పరిహారం అందాల్సినవారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి గానీ, ఇళ్ళ నష్టపరిహారానికి సంబంధించి గానీ ఇంకా పెండింగులో ఉన్న బిల్లులతో పాటు కొత్తగా పెట్టబోయే బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే, నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడించారు. అన్ని విషయాల్లో రాష్ట్రానికి మద్దతుగా నిలుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువనేత, మంత్రి నారా లోకేష్ కు



ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడి అనాగరికం

చిట్వేలు, అక్టోబర్ 17 (ఎల్లో సింగం ప్రతినిధి)

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ న్యాయవాదుల వాదనలు వింటున్న సమయంలో న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు తో దాడి చేయడం అనాగరిక చర్య అని చిట్వేలు మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు మంద నాగేశ్వరరావు అన్నారు. శు క్రవారం చిట్వేలు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో స్పందనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి పై దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడి అని అన్నారు. ఈ దాడి భారత ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. దళితుడైన బీ.ఆర్. గవాయ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక అహంకారపూరితంగా దాడికి పాల్పడ్డాయని ఆయన అన్నారు. దాడికి పాల్పడ్డ రాకేష్ కుమార్ ను వెంటనే అరెస్టు చేసి, దాడికి వెనుక ఉన్న శక్తుల ప్రమేయాన్ని గుర్తించి శిక్షలు పడేలా చేయాలన్నారు. సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన రిటైర్డ్ న్యాయమూర్తుల చేత సమగ్ర దర్యాప్తు చేయించాలన్నారు. ఇలాంటి



సంఘటనలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నగిరిపాటి యాదయ్య, ఎంఎస్పి మండల అధ్యక్షులు ముళ్ళపల్లి నరసింహులు, దూరి చిన్న, వెలగచర్ల వెంకటయ్య, లేబాకు రవి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుదైన వాలుగు చేప లభ్యం



రాజాంఎల్లోసింగం

మండలంలోమడ్డువలసగొర్రిల శ్రీరాములు నాయుడు ప్రాజెక్టు ప్రధాని గేట్లు కట్టివేయడంతో ప్రాజెక్ట్ కింద భాగంలో శుక్రవారం జాలర్లు చేపల వేటలో కొనసాగుతున్న సమయంలో ఒక అరుదైన వాలుగుచేప జాలారీ వలలో చిక్కుకుంది ఆ చేపను స్థానికులు చూచి

## బిసి రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్రం

### 42శాతం రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సముచిత న్యాయం

**-ఈనెల 18న జరిగే 'బంద్'తో కేంద్రం దిగిరావాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**-సిపిఐ జిల్లా కార్యాయం 'శేషగిరిభవన్'లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. రాజకీయ పరమైన వక్రబుద్ధితోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42శాంతం బిసి రిజర్వేషన్ల బిల్లు అమలులో అడ్డంకులు సృష్టిస్తోందని, దీన్ని తెలంగాణ సమాజం తిప్పికొట్టి కేంద్రానికి బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. రాష్ట్ర బిసి జేఏసీ పిలుపుమేరకు 18న జరగనున్న బంద్ జయప్రదం చేయాలనీ,బంద్ విజయవంతంకోసం చేపట్టాల్సిన కర్తవ్యాలపై రాజకీయ పక్షాలు, బిసి, సామాజిక, జర్నలిస్టు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందని, దీనిపై రాష్ట్ర సభల్లో ఆమోదం చేసి పంపితే బిల్లుకు ఆమోదం లభించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ చట్టసభలు, రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతుంటే కేంద్రానికి వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిసి వర్గాల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వారికీ సామజిక, ఆర్థిక, రాజకీయ ప్రతినిధ్యంలో తీరని అన్యాయం జరుగుతోందని, అక్కడి ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రం గుర్తించకుండా బిసి వర్గాల హక్కులను కాలరాసేవిధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం స్పందించి బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా కేంద్రానికి కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. 18న జరిగే బందు, నిరసన ఉద్యమాల ద్వారా కేంద్రానికి తెలంగాణ ప్రజల ఐక్యతను, పోరాట సత్తాను చవిచూపించాలని పిలుపునిచ్చారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్ష పార్టీలు, బిసి, మైనార్టీ, సామజిక, జర్నలిస్టు సంఘాల నాయకులు కంచర్ల జమలయ్య, గొల్లపల్లి దయానంద్, రజాక్, అనుదీప్, కాసుల వెంకట్, వంగ వెంకట్, మద్దెల శివకుమార్, జక్కుల రాములు, యూసుఫ్, అబిద్, కురుమెళ్ళ శంకర్, భూపతి శ్రీను, కోడి లింగయ్య, డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారము

**అన్ని పాన్ షాపులను తనిఖీ చేసిన టూ టౌన్ సీఐ ప్రతాప్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : జిల్లా నుండి గంజాయి మహమ్మారిని పూర్తిగా నిర్మూలించుటలో భాగంగా 15 అక్టోబర్ నుండి15 నవంబర్ వరకు చైతన్యం పేరుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఉత్తర్వులు ప్రకారం జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు రామవరం మరియు రుద్రంపూర్ పరిసరాలలో ఉన్నటువంటి పాన్ షాపులలో మరియు పాలలో గంజాయి కూడా కలిపి సప్లై చేస్తున్నారే అనేటువంటి అనుమానంపై వివిధ పాన్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని అలాగే గంజాయి నీ కంట్రోల్ చేయడంలో ప్రజలు అందరూ సహకరించాలని రామవరం రుద్రంపూర్ ఏరియా ప్రజలను టూ టౌన్ పోలీస్ ల తరుపున కోరుతున్నట్లు తెలిపిన టూ టౌన్ సిఐ ప్రతాప్.

## రైతు సేవా కేంద్రాలను (ఆర్ఎస్కే)లను ప్రారంభం

తిరువూరు, ఎల్లో సింగం

ఎన్.టి.ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ శుక్రవారం తిరువూరు మండలం, మునకుల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలను (ఆర్ఎస్కే)లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ.. రైతులతో ముఖాముఖీగా సమావేశమై, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర (ఎంఎస్పీ)లకే ధాన్యం విక్రయించవలసిందిగా సూచించారు. రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టి, నిర్దేశ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసి విక్రయం చేయాలని సూచించారు.



వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవడం ద్వారా ధాన్యం రవాణాను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, ఇతర రైతుల ధాన్యం రవాణాలో భాగస్వాములై అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంను ఎం ఎల్ ఎ ఆకస్మిక తనిఖీ

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం రిపోర్టర్

సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఆకస్మికంగా నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి, భోజన నాణ్యత గురించి, తరగతుల నిర్వహణ, వంటశాల పరిశుభ్రత, హాస్టల్ శుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల అభిప్రాయాలు అడిగి తెలుసుకుని, అందరికీ మెరుగైన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. అలాగే, వంటశాల మరియు హాస్టల్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్యం, ఆహార నాణ్యత మరియు విద్యా వాతావరణం విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చివరగా, గురుకులం మొత్తం ప్రాంగణం, తరగతి గదులు, హాస్టల్ గదులు పరిశీలించి, అవసరమైన చోట మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ, నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ 786 రఫీ తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ పరస రాజా గురుకులం ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆకస్మిక సందర్శనతో విద్యార్థులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా స్పందించారు.



# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైన దాడి అనాగరికమైన చర్య

హొళగుంద ఎల్లో సింగం న్యూస్.

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైన దాడి అనాగరికమైన చర్య అనిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్పఅన్నారు ఈ సందర్భంగా శు క్రవారం వారు మాట్లాడుతూ
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హొళగుంద మండలంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైన దాడి అనాగరికమైన చర్య అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కెంచప్ప మాదిగ ఆరోపించారు.
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగింద నీ పేర్కొన్నారు.
ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.
జరిగిన దాడి మీద చీఫ్ జస్టిస్ గవాయి స్పందన అత్యంత హుందాతనంతో ఉందన్నారు.
ఎమ్మార్పీ సీనియర్ నాయకుడు కన్నారావు మాట్లాడుతూ దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గిట్టడం లేదు అందుకే ఈ దాడికి తెగ పడుతున్నారు ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదు దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నిటికన్నా ప్రధానంగా రాజ్యాంగ మీద జరిగిన దాడిగా అభివర్ణించారు.
ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలూకు కో- ఇంచార్జి మల్లికార్జున మాట్లాడుతూ రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛ స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని పేర్కొన్నారు.
అందువల్ల భగవద్గీత బైబిల్ ఖురాన్ కన్నా రాజ్యాంగమే మాకు ముఖ్యం అన్నారు.
ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవప్ప మాట్లాడుతూ రాజ్యాంగం కంటే ముందు దళితుల ను పశువుల కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డాం అని తెలిపారు.
ఆ రాజ్యాంగం వల్లనే గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారు .అది జీర్ణించుకోలేకనే ఈ దాడి కి పాల్పడ్డారని తెలిపారు.
అందువల్ల ఈ దాడిని సీరియస్ గా తీసుకొని నిందితుల మీద కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నాం.
తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని కోరుతున్నాం.
నిందితుడు బూటు విసిరి వేయడాన్ని తెలీక గా తీసుకోవద్దని, బూటు కాకుండా అతని చేతిలో మరేదైనా మారనాయుధం ఉంటే ఈ దాడి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చన్నారు.
పత్రికల్లో వచ్చిన వార్తలను అలాగే ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమైన కథనాలు చూసి సుమోటోగా న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ కేసులు నమోదు చేస్తున్నాయి.
అయితే దేశ ప్రజలందరూ ఖండిస్తున్న చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనలో కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దు అని పేర్కొన్నారు.
గవాయి ఖర్జురహో విష్ణుమూర్తి విగ్రహ విషయంలో చేసిన వ్యాఖ్యల మీద వివరణ ఇచ్చినప్పటికీ కూడా కావాలనే దాడి చేయడం జరిగింద న్నారు
ఇవే వాక్యాలు ఏ ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తి చేసి ఉన్నట్లయితే ఈ దాడి జరిగి ఉండేది కాదన్నారు.
బి.ఆర్ గవాయ్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లనే ఈ దాడి జరిగిందనేది ముమ్మాటికి వాస్తవ మని ప్రకటించారు.
గతంలోనూ బాబ్రీ మసీదు కేసులోనూ రాముడు జన్మస్థలం మీద ఉన్నత వర్గాల చెందిన



న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి అయినప్పటికీ కూడా వారి విషయంలో ఎవరు కనీసం విమర్శకుడు చేయలేదు.
అలాగే శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో మహిళలకు ప్రవేశం కల్పిస్తూ తీర్పు వచ్చింది. ఆ తీర్పును మత విశ్వాసాల ఆధారంగా చూసుకుంటే విరుద్ధమైనప్పటికీ రాజ్యాంగ ప్రకారం చట్ట పరంగా సరైన తీర్పుగా ఉంది కానీ ఆ తీర్పు ఇచ్చింది కూడా ఉన్నత వర్గాలకు న్యాయమూర్తులు కనుక ఎవరు విమర్శ చేయలేదు అని తెలిపారు.
కానీ బిఆర్ గవాయ్ దళితుడు కావడం వల్ల దళితులు కనీసం నోరు విప్పే స్వేచ్ఛ కూడా లేదని వైఖరితో అహంకారపూరిత దాడి చేశారన్నారు.
ఈ దాడిని దేశం మొత్తం ఖండిస్తుంది కాబట్టి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు.
అందుకోసం గవాయిపై దాడిని నిరసిస్తూ అలాగే నిందితులను కఠినంగా శిక్షించాలని, సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హెబ్బటం పకీరప్ప, గోవర్ధన్, వెంకటేష్, పల్లి ఈరన్న, కల్లప్ప, రమేష్, కెంచప్ప, ఆంజనయ్య, తిమ్మ, శేషగిరి, దాసప్ప, వెంకటేష్ నగేష్, వీరేష్, సాయి బేస్, దేవేంద్ర, తప్పట మల్లి, భూషణం, వీరేష్ లక్ష్మీకాంత, హనుమంతు, రాజు దేవప్ప, అంబన్న, అంజిని, హనుమప్ప, ముని, బసలింగ, యల్లప్ప, యేసప్ప, ఆనంద, గోపాల్, బాలు, ఉలేష్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్లకు పిఎఫ్ లో జరుగుతున్న మోసాన్ని అరికట్టాలి.

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్

## సిఐటియు ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట వర్కర్ల ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్లకు పిఎఫ్ లో జరుగుతున్న మోసాన్ని అరికట్టి జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వర్కర్లకు జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటి ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ వర్కర్ల జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ కట్ చేయకుండా తక్కువ జీతానికి పిఎఫ్ కట్ చేస్తూ వర్కర్లను కాంట్రాక్టర్ మోసం చేస్తున్నాడని ఆరోపించారు అయినా అధికారులు మాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తారని ఆరోపించారు. జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తే వర్కరు పిఎఫ్ పై రుణాన్ని కూడా తీసుకునే అవకాశం ఉంటుందని అలాంటి అవకాశం లేకుండా వర్కర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. శానిటేషన్ మెటీరియల్ కోసం వర్కర్ల జీతం నుండే కోత విధిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని కాంట్రాక్టర్ నేరుగా హాస్పిటల్కు శానిటేషన్ మెటీరియల్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. అన్ని డిపార్ట్మెంట్లో పనిచేసే వర్కర్లకు సంవత్సరానికి నాలుగు జతల యూనిఫారాలు బూట్లు పంపిణీ చేయాలని సేఫ్టీ మెటీరియల్ అందించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంట్రాక్టర్ టెండర్ ముగిసిందని భవిష్యత్తులో టెండర్ వేసే కాంట్రాక్టర్లు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిన వారికే అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయకుండా కాంట్రాక్టర్ వర్కర్లను ఊడిగం చేయించుకునే విధానానికి వ్యతిరేకంగా సిఐటియు ఆందోళన




చేస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి హాస్పిటల్ అధికారులు మరియు జిల్లా వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని హాస్పిటల్ సూపరిండెంట్ రాధా మోహన్ కి అందించారు. కాంట్రాక్టర్ వర్కర్లకు అందిస్తున్న పీఎఫ్ సౌకర్యం జీవో ప్రకారం ఇస్తున్నాడా లేదా అనేది అధ్యయనం చేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, సక్రం విజయ్, గంగ బండారు లక్ష్మి, ధర్మపురి లక్ష్మి ,అనిల్, మల్లికాంబ ,జయమ్మ ,సంధ్య, వెంకటేశ్వర్లు, సరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి

## మీద జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల జెండాలతో నిరసన



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ మరియు వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు 17-10-2025 తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల ఎం.ఆర్.ఓ.కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. జిల్లా కలెక్టర్ మామిడిపల్లి సురేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడు అయిన బోషణ రామకృష్ణుడు గవాయి గారిపై జరిగిన దాడిని నిరసిస్తూ, ఈ ఘటనపై సమగ్రమైన విచారన జరిపించాలి.భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినా దళితుడు బోషణ రామకృష్ణుడు గవాయి గారిపై జరిగిన దాడిని నిరసిస్తు,ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపి దీని వెనుక ఉన్న శక్తులు గుర్తించి శిక్షించాలి అని డిమాండ్ చేస్తున్నాము.సీజే గారి మీద దాడి చేసిన వ్యక్తిపై న్యాయవాది రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించేలా వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలి. అందుకోసం సుప్రీంకోర్టు లో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడే సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. దళితులకు ఆత్మగౌరవం రాజ్యాంగ రక్షణ కల్పించాలి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేస్తే, సామాన్య పౌరుడికి రక్షణ ఎక్కడ ఉంటుంది.ఈ సంఘటనను బట్టి భారతీయ పౌరుడు కచ్చితంగా ఖండించాలి అని. 2025 మే 15న షెడ్యూల్ కులాల నుండి భారతదేశపు 52వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా బాధ్యతలు స్వీకరించిన బి.ఆర్ గవాయి, అంబేద్కర్ సిద్ధాంతాలపైన సామాజిక సమానత్వం,మానవ హక్కులపైన,న్యాయపరమైన విలువల పైన పూర్తి అవగాహన ఉన్న గొప్ప వ్యక్తి పై దాడి ప్రయత్నం అమానుష మైన చర్య. ఈ దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోని శిక్షించాలి అని. అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలు ,ఐఏఎస్, ఐపీఎస్ అయిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చివరకు ఈ దేశానికి రాష్ట్రపతి అయిన కులం అంటరానితనం,కుల వివక్షత అణిచివేతలు వెంబడించి హింసిస్తున్నాయి. మానసికంగా,శారీరకంగా రక్షణ లేదు. సాధారణ నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారి పై దాడి నుంచి ఐపీఎస్ అధికారిపై ఆత్మహత్య ప్రేరేపితం వరకు కొనసాగుతున్నాయి. సామాజిక సమానత్వం లేని రాజకీయ ప్రజాస్వామ్య ఒక చిత్తు కాగితం లాంటిది అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అంటరానితనం కులం వారి వ్యవస్థలు నిర్మూలన జరగాలని సామాజిక అసమర్థులు ఆర్థిక అవసరతలు లేని,వివక్షతలు లేని అణచివేతలు లేని నవసమాజ రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని కోరుచున్నాము. పార్వతీపురం మన్యం జిల్లా ఎమ్మార్పీఎస్(%వీ=ాూ%)అధ్యక్షులు గొడబ ప్రభాకరరావు మాదిగ (సీనియర్ జర్నలిస్ట్),ఎంఈఎఫ్ గుంట గంగరాజు మాస్టర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ కాగాన సాల్మన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామీణ అధ్యక్షులు గొడబ గుంపు స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఎన్.ప్రసాద్ మాదిగ, గొడబ చెర్రీ మాదిగ, గొడబ రామారావు మాదిగ, సవరపు చరణ్ మాదిగ, గొడబ రామారావు మాదిగ, పట్టణ ఉప అధ్యక్షులు ఎస్.సుందరావు మాదిగ ,మండల కన్వీనర్లు మాత రమణ మాదిగ,కో కన్వీనర్లు ఎమ్మార్పీఎస్, ఎం.ఈ ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# దీపావళి బాణసంచా విక్రయాలు, నిల్వలపై జిల్లా ఎస్పీ కఠిన హెచ్చరికలు

**చిట్వేల్, (ఎల్లో సింగం ప్రతినిధి)** రాబోయే దీపావళి పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బాణసంచా నిల్వలు, విక్రయాలపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు.ప్రభుత్వం జారీ చేసిన పేలుడు పదార్థాల చట్టం ప్రకారం నిర్దేశించిన నిబంధనలను తప్పక పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.తప్పనిసరిగా పాటించాల్సిన ముఖ్య నిబంధనలుబాణసంచా తయారీ, నిల్వ, విక్రయాలకు సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరి.నిల్వల ప్రదేశాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పక అమలు చేయాలి.విక్రయాలు జనవాసాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు దూరంగా, అధికారులు నిర్ణయించిన సురక్షిత ప్రదేశాల్లో మాత్రమే జరగాలి.దుకాణాల మధ్య తగినంత భద్రతా దూరం పాటించాలి.ప్రతి విక్రయ కేంద్రంలో అగ్ని నిరోధక సిలిండర్లు, ఇసుక, నీటి బకెట్లు తప్పనిసరిగా ఉంచాలి.బాణసంచా నిల్వ ఉన్న ప్రదేశాలలో ధూమపానం, పెట్రోల్ లేదా మండే వస్తువులు ఉంచరాదు.18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను బాణసంచా తయారీ లేదా విక్రయాల్లో నియమించరాదు. ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తిదీపావళి సందర్భంగా పటాకులు కాల్చేటప్పుడు చిన్నపిల్లల పక్కన పెద్దవారు తప్పనిసరిగా ఉండాలి.గడ్డి నిల్వల దగ్గర, పశువుల పాకల వద్ద, లేదా పెట్రోల్ బంక్‌ల సమీపంలో పటాకులు కాల్చరాదు.పటాకులు కాల్చేటప్పుడు నూలు (కాటన్) దుస్తులు మాత్రమే ధరించాలి.బాణసంచా అక్రమ విక్రయాలు లేదా నిల్వల గురించి ఎవరికైనా సమాచారం ఉంటే, వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని హామీ ఇచ్చారుజిల్లా ప్రజలందరూ నిబంధనలు పాటించి, ప్రమాద రహిత



దీపావళిజరుపుకోవాలనికోరుతూ"అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా నిల్వలు, విక్రయాలు నిర్వహించినా చర్యలు తప్పవు" అని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు.

# రాజాం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తాం

## ఎమ్మెల్యే కొండ్రు మురళిమోహన్




**రాజాంఎల్లోసింగం** మాజీ మంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారం రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం నాయకులతో కలిసి నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమం పై చర్చించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాజాంమెయిన్ రోడ్డు పనులు తొంబై శాతం వరకు పూర్తి అయ్యాయని ఆయన అన్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రించేందుకు రాజాం అంబేద్కర్ జంక్షన్ నుండి సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసామన్నారు. అనంతరంరాజాం బొబ్బిలి రోడ్డులో గల సెయింట్ ఆన్స్ స్కూల్ వెనుక నూతనంగా నిర్మించిన జి.ఎం.ఆర్ వరలక్ష్మీ కళాక్షేత్రంను ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్ పరిశీలించారు .ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు కళాక్షేత్రాన్ని. ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ రానున్నారని ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకళాకారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు..

# పలువురును పరామర్శించిన

## ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్



**రాజాం ఎల్లో సింగం అక్టోబర్ 17** మాజీ మంత్రి వర్యులు రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శుక్రవారంరాజాం టౌన్ 10వ వార్డ్ కాలేపు వీధి కర్రా సూర్యారావు గారి నాన్న గారు అనారోగ్యం తో బాధపడుతున్న వారిని యొక్క యోగక్షేమాలుఅడిగి వారినిపరామర్శించారు. అనంతరం పేనుబాక గ్రామం వద్ద ఎమ్మెస్సార్ ఫైర్ వర్క్ షాప్ ను. సందర్శించి దీపావళి సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం భొద్దాంగ్రామంలో ఇటీవల కొన్న రామచంద్ర గారి చిన్నాన్న ఇటీవలమరణించటముతోవారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కొండ్రు మురళిమోహన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# శనగ రైతులకు అండగా ఉంటాం

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

**-రైతు ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యం**

**-రబీ సీజన్ లో సబ్సీడీపై శనగ విత్తనాలు అందచేసేందుకు చర్యలు తీసుకుంటాం**




అమరావతి, ఎల్లోసింగం

రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా శనగ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు అభ్యున్నతే మా లక్ష్యం. ప్రతి రైతు అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఇప్పటికే జిల్లాల వారీగా అంచనా వేస్తోందని, ప్రతి రైతు అవసరాలకు సరిపడే విత్తనాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతు కష్టపడి పండించే ప్రతి గింజ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమవుతుంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. రైతు కోసం కొత్త ఆలోచనలు, సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం లాభదాయకంగా మారాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ప్రత్యేక దిశానిర్దేశాలు ఇచ్చారు. రైతు ఆదాయాన్ని పెంచే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్...

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్య ను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ప్రజలు అందించిన వివిధ సమ స్యలతో కూడిన వినతి పత్రాలను ఆయ న స్వీకరించారు. ఈ మేరకు పార్వతీపు రం నియోజకవర్గం లోని సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాల తో పాటు పార్వతీపురం మున్సిపాలిటీ కి చెందిన పలువురు ప్రజలు ఇళ్ల స్థలా లు, భూసమస్యలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఉద్యోగ అవకాశాలు, తదితర సమస్యలపై విన తులు అందించారు. వచ్చిన వినతులపై సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చేయడంతో ప్రజలు ధన్య వాదాలు తెలిపారు...



# అగ్ని ప్రమాదాల నివారణ మరియు పండుగ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్

రంపచోడవరం,చింతూరు (ఎల్లో సింగం ప్రతినిధి):



రాబోయే దీపావళి సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు కొరకు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రంపచోడవరం మరియు చింతూరు డివిజన్లకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్.ఐలు మరియు ఫైర్ ఆఫీసర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అధికారుల బాధ్యతలపై సబ్ కలెక్టర్ గారు కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 20వ తారీకున సోమవారం జరగనున్న దీపావళి పండుగకు దీపావళి సామాన్లు అమ్మే యజమానులు ఆయా మండలాల్లోని తాసిల్దార్లు అనుమతులు కొరకు దరఖాస్తులు సమర్పించుకునే విధంగా సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లో అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు అమ్మిన వారిపై శాఖాపరమైనచర్యలుతీసుకోవడంజరుగుతుంద ని, రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాల్లో, చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో దీపావళి అమ్మకపు దుకాణాదారులు తప్పకుండా అధికారులు జారీ చేసిన నియమ నిబందనలు పాటించాలని, దీపావళి అమ్మకపు దుకాణాల్ని పాఠశాలలు, ఆసుపత్రులు మరియు పెట్రోల్ బంకులకు దూరంగా తాసిల్దార్లు నిర్దేశించిన బహిరంగ ప్రదేశాలలో మాత్రమే విక్రయించాలి, దుకాణాలకు మధ్య కనీసం 5 మీటర్ల దూరం పాటించాలని, ఇసుక బుక్కెట్స్, ఫైర్ extinguishers, water drums అందుబాట్లో ఉంచుకోవాలని, వాహనాలు పార్కింగ్‌కు sign boards పెట్టలాని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీపావళి సామాన్లు అమ్మే యజమానులు ఆయా మండలాలలోని తాసిల్దార్లకు దరఖాస్తులు సమర్పించాలని అదేవిధంగా సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి దీపావళి సామాన్లు అమ్ముకునే విధంగా అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. దీపావళి పండుగ అయ్యేంతవరకు అగ్నిమాపక అధికారులు సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది అలర్ట్ గా ఉండాలని ఆయన అన్నారు. దీపావళి సామాన్లు అమ్మే ప్రాంతాలలో ముఖ్యంగా సాధ్యమైనంతవరకు అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

# కలెక్టర్ పుట్టపర్తి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి బస

పుట్టపర్తి, ఎల్లో సింగం

జిల్లా కలెక్టర్ ఎ .శ్యామ్ ప్రసాద్ పుట్టపర్తిలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి సందర్శించి విద్యార్థుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల వసతి, ఆహార నాణ్యత, పరిశు భ్రత, విద్యా సదుపాయాలు, మరియు ఇతర సౌకర్యాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. తర్వాత కలెక్టర్ గారు విద్యార్థులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను



తెలుసుకున్నారు. విద్యార్థులు ధైర్యంగా చదువుకుని మంచి స్థానాల్లో

# కుప్పం బాలికలు ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమం!

కుప్పం ఎల్లోసింగం



విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలని ప్రోత్సహించే లక్ష్యంతో, రూ. 25,000 విలువైన క్రీడా పరికరాలను కుప్పం బాలికల ఉన్నత పాఠశాలకు శ్రీ రామలింగం గారు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయి ౦ అవి శారీరక దృఢత, మానసిక స్థైర్యం, జట్టు భావన, మరియు నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థులలో కొత్త ఉత్సాహం, స్ఫూర్తి నింపుతాయి. ఈ క్రీడా పరికరాల ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణ అబ్దుల్ ఖమర్

మచిలీపట్నం: ఎల్లో సింగం న్యూస్



చల్లపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ ఖమర్ మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారిగా రక్తదానం చేశాడు. ఎముక విరిగి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న జయమ్మ అనే మహిళకు రక్తం అవసరమని తెలిసి, రోగి బంధువులు అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ గ్రూప్‌ను సంప్రదించారు. విషయం తెలిసిన వెంటనే ఖమర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆసుపత్రికి చేరుకుని రక్తం అందజేశాడు. శుక్రవారం మసీదుకు వెళ్లాల్సిన సమయానికీ మానవ సేవను ముందుంచి చేసిన ఈ సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.



విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైయున్న కనకదుర్గాదేవి అమ్మవారిని దర్శనానికి ఇచ్చేసిన తిరుపతి తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ధర్మకర్త అయిన గౌరవ శ్రీ శాంతారామ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. గులివిందల లీలావతి కాశీ విశ్వేశ్వర దేవస్థానంట్రస్ట్ బోర్డ్ నెంబర్,

# సర్వీస్ రిజిస్ట్రేషన్ ను ఉచితంగా పంపిణీ చేసిన ఎస్టియు

హొళగుంద ఎల్లో సింగం న్యూస్




నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు సేవా పుస్తకములు (సర్వీస్ రిజిస్టర్) ఎస్.ఆర్. ఉచితంగా అందిస్తున్నట్లు ఎస్ టి యు సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ హొళగుంద (ఎస్ టి యు) హొళగుంద మండల విద్యాశాఖ అధికారి 1 సుధారాణి మండల విద్యాశాఖ అధికారి 2కబీర్ సీనియర్ నాయకులు జి దొడ్డ బసప్ప, బీ టీ ఖలందర్ వారి ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సేవా (ఎస్ ఆర్ )పుస్తకాలు మరియు ఫార్మ్ప అందజేస్తున్నట్లు వారు తెలిపారు

# పేద బడుగు బలహీన వర్గాల వారికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా భారీగా వివిధ వస్తువులపై పన్నులు తగ్గించడం

## రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్







రంపచోడవరం ఎల్లో సింగం (ప్రతినిధి) శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఏడు మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులతో, వర్తక సంఘాలతో, అంగన్వాడి టీచర్లతో, అంగన్వాడి ఆయాలతోవివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ మన భారతదేశంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ద్వారా పేద బడుగు వర్గాల వారికి వివిధ రకాలైన వస్తువులు కొనుగోలు చేసిన వారికి ఈ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రతిరోజు నిత్యవసరాల వస్తువులకు ఉపయోగిస్తున్న సామాన్య ప్రజలకు 0 శాతం నుండి 5 శాతం వరకు వివిధ నిత్యవసర వస్తువులకు పన్ను లు చాలావరకు తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై మండలాల పరిధిలోగల సచివాలయాల గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ద్వారా ట్రాక్టర్లు, కార్లు, రెండు చక్రాల వాహనాలకు అదేవిధంగా ఎలక్ట్రానిక్ పరికరాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం భారీగా రేట్లు తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని మహిళ తల్లులు ఇంటికి కావలసిన వివిధ రకాలైన ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేసిన వారికి ఇకనుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా రేట్లు తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ముందుగా రాజమండ్రి వాస్తవ్యులు విభూతి లోవరాజు, వి.రాంప్రసాద్, వి, రఘురాం బుర్రకథ కార్యక్రమం ద్వారా ప్రజలకు జీఎస్టీ పై అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ జనరల్ డివిన్వి రమణ, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. రామ మోహన్ రావు,ఎంపీడీవో వై. రాజబాబు,ఏవో పి. జయంతి,డిప్యూటీ తహసిల్దార్ స్వామి,అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సంఘుల సభ్యులు,అంగన్వాడి టీచర్లు,వర్తక సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# “డ్రగ్స్‌కు దూరం, విజయం మీ సొంతం”

## “డ్రగ్స్ ముట్టుకోవద్దు ం బలహీనతను జయించండి”



చిట్వేల్ అక్టోబర్ 17 (ఎల్లో సింగం ప్రతినిధి) జిల్లా యువత భవిష్యత్తు కోసం అన్నమయ్య జిల్లా పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ కళాశాలల్లో మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వాడకం నివారణ మరియు రోడ్డు భద్రత (రోడ్ సేఫ్టీ) పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పోలీసులు విద్యార్థులకు సందేశమిస్తూ “సరదాకైనా డ్రగ్స్ ముట్టుకోవద్దు. ముట్టుకునే ముందు ఒకసారి ఆలోచించండి. బలహీన క్షణాలను జయించండి, అప్పుడే జీవితంలో విజయం మీదే. తాత్కాలిక ఆనందం కోసం విలువైన జీవితాన్ని కోల్పోవద్దు. డ్రగ్స్ వాడకం అనర్థాలకు దారి తీస్తుంది. ఎవరికైనా డ్రగ్స్ వాడకం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి” అని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు“ప్రియమైన యువత, ‘జీవితాన్ని జయించు’ అనే నినాదం మీ గుండెల్లో నిలిచిపోవాలి. డ్రగ్స్ అనే చీకటి దారి వైపు ఒక్క అడుగు కూడా వేయవద్దు. మీ తల్లిదండ్రులు, సమాజం మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మీ శక్తిని, తెలివితేటలను సరైన లక్ష్యాల వైపు మళ్లించండి. బలహీనతను ఓడించి, మీ విజయాల వెలుగుతో జిల్లాకు కీర్తి తీసుకురండి. అన్నమయ్య పోలీసులు ఎప్పుడూ మీకు మార్గదర్శకులుగా, రక్షకులుగా ఉంటారు. మా సహకారం ఎప్పుడూ మీతో ఉంటుంది.అన్నమయ్య జిల్లా పోలీసుల ఈ చైతన్య కార్యక్రమం విద్యార్థుల్లో విశేష స్పందన రేపింది. యువతలో డ్రగ్స్‌పై వ్యతిరేక దృక్పథం పెంపొందించడంలో, రోడ్డు భద్రత పట్ల చైతన్యం కలిగించడంలో ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయక అడుగుగా నిలిచింది.

# చిన్మయి చిన్న... ఆలోచన మిన్న

## 10వ పుట్టినరోజు తన పాఠశాల్లో మొక్క నాటి అందరు మన్ననలు పొందిన వైశాఖి చిన్మయి

రాజాంఎల్లోసింగం అక్టోబర్ 17 ఇంతెంతై వటుడింతై.అన్న చందంగా వయసు చిన్నదైన జీవితంలో ఉన్నత శిఖరాలు చేరాలని.మంచి పనులు చేయలనే గొప్ప దృఢ సంకల్పం..పెద్ద మనస్సు.ఈ చిన్నారి వైశాఖి తన జన్మదినం రోజు చదువుకున్న పాఠశాలలో మొక్క నాటాలనే మెదడులో లోని ఆలోచనకు కు మనసు ద్వారా అంకురార్పణకు శ్రీకారం చుట్టడం తల్లిదండ్రులు .కుటుంబ సభ్యులు. .పెద్దలు.. పర్యావరణవేత్తలు.. ప్రకృతి ప్రేమికులు. ఉపాధ్యాయులు. స్నేహితులు.. మన్ననలు.. ఆశీర్వాదాలు. పొందుతుంది.సాధారణంగా జన్మదిన రోజు నాడు ప్రతివారు బంధుమిత్రులతో కలిసి వేడుకలు జరుపు కోవడం.. బహుమతులు ఇవ్వడం, పుచ్చుకోవటం కేకులు కట్ చేయడం వంటి కార్యక్రమాలు చేస్తారు.కానీ ఈ చిన్నారి తన పుట్టినరోజు నాడు జీవితంలో గుర్తుండే ఒక మంచి పని చేయాలని . మనసులో ఒక దృఢ సంకల్పన పెట్టుకొని ప్రతి ఒక్కరికి ఉపయోగపడే మొక్క నాటాలనే ఆలోచన రావడం ప్రకృతి ప్రేమికురాలుగా.. పర్యావరణం పరిరక్షణకు తాను సైతం సిద్ధమనే గొప్ప మనసు రావడం ముదావాహం.”కుటుంబ సభ్యులతో స్నేహితులతో ఎంతో ప్రేమగా ఈ ప్రపంచాన్ని మరింత అందమైన ప్రదేశం గా మార్చాలని.. తన మధుర స్మృతులతో తమ కోరికలన్నీ నెరవా నెరవేరాలని” స్ఫూర్తిదాయక జన్మదిన సందేశాన్ని ఆచరించడానికి అందరూ ఆలోచిస్తారు.తండ్రి డాక్టర్ జి లీలా వరప్రసాదరావు (జర్నలిజం లో పీహెచ్డీ) సీనియర్ జర్నలిస్ట్, పరిశోధకుడు, రచయిత, సాహితీ వేత్త ఉత్తరాంధ్ర ప్రాంతపై గొప్ప పరిశోధక రచయితగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో జర్నలిజం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, తల్లి మాధవి మత్స్యశాఖ విభాగంలో( గ్రామ సచివాలయం) ఉద్యోగం చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆలోచనలు.. అడుగుజాడలు..సేవ తత్పరతను.. చిన్మయి చిన్ననాటి నుంచే అలవర్చుకొని తన అక్క యోగాంజలి సహకారం ఆలోచనలతో చదువులో చురుకుగా ఉంటూ పాఠశాలలో మంచి విద్యార్థినిగా రాణిస్తుంది. వైశాకి చిన్మయి తన చదువుతున్న పాఠశాల కేశవరెడ్డి పబ్లిక్ స్కూల్లో తన తల్లిదండ్రులతో మొక్క నాటడం తన తోటి స్నేహితులు, ఉపాధ్యాయుల గొప్ప ఆలోచన రేకెత్తించింది. ఈ సందర్భంగా వైశాఖి చిన్మయికు వారు అభినందనలు ఆశీర్వచనాలు తెలిపారు.గొప్ప ఆలోచన మహావృక్షమై సమాజానికి సేవ చేయాలనే ఆశయ సాధన కు బాటలు వేయాలని తాతయ్య నాన్నమ్మ అమ్మమ్మ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్నేహితులు బంధుమిత్రులు అభినందనలు.. ఆశీర్వాదాలతో శుభాకాంక్షలు తెలిపారు



# ఇరు కలెక్టర్‌లు ఒక్కసారి కృష్ణునిపాలెం పునరావాసన్ని విజిట్ చెయ్యండి

**-ఇటు జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెహ్రూ**

**-అటురంపచోడవరం నియోజకవర్గంఎమ్మెల్యేశిరీషదేవి సర్పంచ్ లకు సెక్రటరీలకి ఆదేశాలు ఇవ్వండి.**

**-కృష్ణునిపాలెం పునరావాస కాలనీకి దిక్కెవ్వరో అర్ధం కావట్లేదు.**

దేవీపట్నం(ఎల్లోసింగంప్రతినిధి): రంపచోడవరంనియోజకవర్గంలో దేవీపట్నం మండలంఆంధ్రుల జీవనాడి గా పిలవబడే పోలవరం ఇరిగేషన్ ప్రాజక్ట్ లో గోదావరిని ఆనుకొని వున్నా ప్రధాన మండలం ఐనటువంటి దేవీపట్నం మండలంలో సుమారు 44గ్రామాల 15000వేల కుటుంబాలు ముంపునకు గురి కావటం తో 18గ్రామాల్లో ఉన్నటువంటి గిరిజనేతరులను సుమారు 4000వెలమందిని గోకవరం మండలంలో గల కృష్ణునిపాలెం పంచాయితీ లో రాజుపాలెం దగ్గర పునరావాసం కల్పించారు...

2020లో బ్యాక్ వాటర్ ద్వారా నిర్వశితులు స్వయంగా గ్రామాలను కాళీ చేసి అసంపూర్ణంగా వున్నా పునరావాస కాలనీల్లో వారికీ చేటాయించిన నివాసలకు చేరుకున్నారు అయితే నాటి వైసీపీ ప్రభుత్వం లో కాంట్రాక్టర్లు నామ మాత్రంగా 26కాలమ్స్ వున్నా ఆర్డర్ ప్రకారం నిర్మించకుండా 14లేదా 15 కాలమ్స్ లో నిర్మించి చేతులు దులుపుకున్నారు...నాటి ప్రభుత్వం లో ఎంపీ నిధుల నుంచి సత్యసాయి త్రాగున్నీరుని ట్యాంక్ నిర్మించారు కానీ ఒకరోజు వస్తే 10రోజులు ఎదురు చేసిడాల్సిన పరిస్థితి...

విషయం:- గత వైసీపీ ప్రభుత్వం లో పంచాయితీ నిధులను పక్కదారి పట్టించిన విషయం తెలిసిందే 2020నుంచి 2024ఎన్నికల వరకు మనం 5ఎక్కడ చుసిన ఏ పంచాయితీ వెతికిన పారిశుధ్యం ఎక్కడ కనిపించలేదు అడిగితే నిధులు లేవు అనే సాకు అడిగినావాళ్లాపై కేసులు పెడతారానే భయం...ఎన్నికిల తర్వాత నూతనంగా ఏర్పడ్డ %చీణూ% కూటమి ప్రభుత్వం రాష్ట్రం అంతటా ఒకే రోజు గ్రామసభలు నిర్వహించి పంచాయితీ పరిస్థితులు తెలుసుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయితీ రాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు పార్టీ చూడకుండా రాష్ట్రం అంతటా వున్నా సర్పంచులకు నిధులు విడుదల చేయటం జరిగింది కానీ కృష్ణునిపాలెం పునరావాస కాలనిలో గల ఆరు పంచాయతీ గిరిజనేతరులకు అధికారం వచ్చిన గడిచిన కాలంలో ఒక్కరోజు కూడా శానిటైజేషన్ కానీ పారిశుధ్యం కానీ,బీచింగ్ చల్లటం కానీ జరగలేదు. ఎక్కడికక్కడ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవటం వలన దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.విషజ్వరాలు





# ఆదివాసీలను నిలువు దోపిడీ చేస్తున్న పాలకులు

## రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలకు, చదువులకు దూరం అవుతున్న ఆదివాసీలు

### అందని దక్షగా రాజ్యాంగ ఫలాలు - ఆదివాసి సంక్షేమ పరిషత్

రంపచోడవరం(అడ్డతీగల) (ఎల్లో సింగం ప్రతినిధి) శుక్రవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్(274/16) బృందం అడ్డతీగల మండలం పెద్దమనకన గడ్డ గ్రామాన్ని పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడు తూ ఆదివాసీలను ప్రభుత్వాలు పాలకులు నిలువు దోపిడి చేస్తున్నారు అని, ఆదివాసులను కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారని, అమాయక ఆదివాసీ సమస్యల పట్ల ఆదివాసీ ప్రజా ప్రతినిధులు కూడా కనీసం స్పందించకపోవడం బాధాకరమని, ఆదివాసి రిజర్వేషన్లతో గెలిచిన ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసి సమస్యలు ఆదివాసి చట్టాలు గురించి మాట్లాడటం మానేసి నాన్ ట్రైబల్స్ సమస్యల గురించి అభివృద్ధి గురించి పాటుపడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఆదివాసీలకు 10 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు రద్దు చేయడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదని, విద్యాసంస్థల్లో రేషన్ కార్డు లేకపోవడంతో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని, ఫీజులు కట్ట రేటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదని, విద్యాసంస్థల్లో రేషన్ కార్డు లేకపోవడంతో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని, ఫీజులు కట్ట రేటు చాలా మంది ఆదివాసి విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంత భూమి ఉన్న అవి కేవలం వర్షాధార పంటలేనని, ఆ పంటలు కేవలం ఆదివాసులకు తినటానికి మాత్రమే అందుతాయని, సరైన వాతావరణ పరిస్థితులు లేనప్పుడు తినడానికి కూడా ధాన్యం పండదని అటువంటి భూములు ఉన్న ఆదివాసుల రేషన్ కార్డులు రద్దు చేయటం దుర్మార్గమైన చర్యని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.బయట ప్రాంతాల నుండి వలసలు వచ్చిన నాన్ ట్రైబల్స్ వందల ఎకరాలు కబ్జా చేసి అనుభవిస్తున్నారని, స్థానికంగా పుట్టి పెరిగిన ఆదివాసులకు మాత్రం సాగుభూమి లేదని. సాగుభూమి లేని నిరుపేద ఆదివాసులకు ప్రభుత్వం తక్షణమే భూమిని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆదివాసులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు సంక్రమించిన చట్టాలపై ప్రతి ఆదివాసి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ఆదివాసి హక్కులను అనుభవించగలమని, ఏజెన్సీ ప్రాంతంలో భూమి నీరు అడివి అందులోని కనీసంపదపై అడవి వనరులపై పూర్తి హక్కు ఆదివాసులదే నని వాటిని అన్యాక్రాంతం కాకుండా ఆదివాసి భవిష్యత్ తరాల కొరకు కాపాడుకోవాలని ఆయన సూచించారు. 1/70 చట్టం అమలు కొరకు ఆదివాసీలందరూ కూడా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. రాజకీయ పార్టీలు ఆదివాసులను విభజించి పాలించు సూత్రం తోటి ఐక్యతను




దెబ్బతీసేసి ఆదివాసి హక్కులను దోచుకుంటున్నారని. ఆదివాసులందరూ ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఆదివాసి సంస్కృతిని పరిరక్షించాల్సిన బాధ్యత పాటించాల్సిన బాధ్యత ఆదివాసులదేనని అయినా అన్నారు. ఆదివాసుల అనక్యత వలన నాన్ ట్రైబల్స్ ఏజెన్సీ ప్రాంతాన్ని దోచుకుంటున్నారని వీటన్నిటిపై పోరాడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆదివాసి ప్రజాప్రతినిధుల చేతగానితనం వలన ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను నాన్ ట్రైబల్స్ కి దోచిపెడుతున్నారని మండిపడ్డారు. గ్రామంలోని ఆదివాసి సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా తమ సంఘం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, ముళ్ళ పురుషోత్తం రెడ్డి, పర్శిక సుబ్బారావు, కుడబల వెంకన్న దొర, సారపు చిన్నబ్బాయి దొర, తాటి వెంకన్న,శ్యామల గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటరత్నం పదవీ విరమణ ఘనసత్కారం

చిట్వేలి అక్టోబర్ 17 (ఎల్లో సింగం ప్రతినిధి) రైల్వేకోడూరు నియోజకవర్గ మంగంపేట గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ వెంకటరత్నం నేడు పదవీ విరమణ పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని, పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు మరియు గుంతకల్లు రైల్వే డివిజన్ డిఆర్యుసిసి రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షులు మరియు గుంతకలు రైల్వే డివిజన్ డిఆర్యుసిసి మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి హాజరై, శ్రీ వెంకటరత్నం ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.




తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ“వెంకటరత్నం ప్రభుత్వ సేవలో నిబద్ధతతో, నిజాయితీతో విద్యార్థులకు అద్భుతమైన బోధన అందించారు. ఆయన చేసిన సేవలు మరువలేనివి. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉపాధ్యాయుని సేవలను కొనియాడారు.



విజయనగరం: ఎల్లో సింగం న్యూస్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు “ప్రజాదర్బార్” నిర్వహించి ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు

# విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోండి...

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**-వారానికోసారికి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు**

**-హాస్టళ్లలో పరిశుభ్రత తప్పనిసరి**

**-'అన్నపర్రు' ఘటనలు పునరావృతం కానివ్వొద్దు**

**-రాబోయే టెన్త్, ఇంటర్ లో వంద శాతం ఫలితాల రావాల్సిందే**

**-డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లతో జూమ్ కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత**

అమరావతి :ఎల్లో సింగం

బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో చదివే విద్యార్థులకు కంటికి రెప్పల్లా, సొంత బిడ్డల్లా చూసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రోజూ కురుస్తున్న వర్షాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వారానికోసారి సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు ప్రతి రోజూ హాస్టళ్లను సందర్శించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లతో మంత్రి సవిత శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్టళ్లలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు వేడి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలన్నారు. వసతి గృహాల పరిసరాలను, మరుగుదొడ్లు, బాత్ రూమ్ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా స్థానిక సంస్థల సాయంతో ఫాగింగ్ చేయించాలని మంత్రి సవిత ఆదేశించారు.

**దురదృష్టకర ఘటనలకు తావివ్వొద్దు**

ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని సంక్షేమ హాస్టళ్లలో దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులను కన్న బిడ్డల్లా, కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. వారానికోసారి హాస్టళ్లకు సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్య సిబ్బందితో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. ఎవరికైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యాధికారితో వైద్యమందించాలని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించాలని స్పష్టంచేశారు.అవసరమైతే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించాలని స్పష్టంచేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, మారుతున్న వాతావరణ పరిస్థితులతో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. హాస్టళ్లలో విపత్కర పరిస్థితులు తలెత్తగానే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలన్నారు. అన్నపర్రు బీసీ హాస్టల్ వంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దన్నారు.



**రోజూ తనిఖీ ఫొటోలు పంపండి...**

డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, కో ఆర్డినేటర్లు రోజూ తమ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను సందర్శించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. సందర్శించిన కో ఆర్డినేట్ ఫొటోలతో తనిఖీ నివేదికలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపర్చాలన్నారు. హాస్టళ్ల నిర్వహణలో వార్డెన్లు, డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, కో ఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**వంద శాతం ఫలితాలే లక్ష్యం**

రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు రావాలని, ఇందుకోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులతో ప్రేమ పూర్వకంగా మెలుగుతూ, విద్యపై ఆసక్తి కలిగేలా విద్యార్థులతో ప్రేమ పూర్వకంగా మెలుగుతూ, విద్యపై ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేలా చూడాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ కార్యదర్శి మాధవీలత, వివిధ జిల్లాలకు డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, హాస్టల్ వార్డెన్లు కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి

## శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో స్వాగతం పలికిన పోతుగుంట

నందలూరు,అక్టోబర్ 17:- (ఎల్లో సింగం ప్రతినిధి)

ఈనెల 16వ తారీఖున శ్రీశైల క్షేత్రానికి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం శ్రీశైల క్షేత్రానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేసిన సందర్భంగా ఆలయ చైర్మన్ గా పోతు గుంట రమేష్ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి వారికి స్వాగతం పలకడం జరిగింది.అనంతరం వారు స్వామివారిలను అమ్మవార్లను ప్రత్యేక అభిషేకం కుంకుమార్చన వేద పండితుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం వారు శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీశైలం క్షేత్రం ఎంతో శోభాయమానంగా నరేంద్ర మోడీ ఘనస్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీశైలం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి మొట్టమొదటిసారిగా జ్యోతిర్లింగము శక్తిపీఠము ఒకే చోట ఉన్న క్షేత్రము మరియు నిత్యము చండీ హెూమం జరిగే క్షేత్రము భూమండలానికి నాభి స్థానంలో



ఉన్నటువంటి క్షేత్రము అని. ఈ క్షేత్రానికి నరేంద్ర మోడీ రాకతో మరింత ప్రాచుర్యంలోకి వస్తుంది అని. రాబోయే రోజుల్లో మరింత ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని. భక్తులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించబోతున్నామని వారు తెలియజేయడం జరిగినది.

# స్మార్ట్ కార్డు విధానంతో రేషన్ పంపిణీలో అవకతవకలకు చెక్

### ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

స్మార్ట్ కార్డు విధానంలో రేషన్ పంపిణీ తో వినియోగదారులకు సక్రమంగా సరుకులు అందడమే కాకుండా రాష్ట్రంలో ఎ క్కడైనా రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు.శుక్రవారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మ న్ గొట్టాపు గౌరీ, వెంకటరమణ టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కస్తూర్బా జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థిని జర్పుల శ్రీవల్లికి మెరుగైన వైద్యం అందించాలి

### శ్రీవల్లి తల్లిదండ్రుల ఆవేదన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం : ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం శివైగూడెం దగ్గర కస్తూర్బా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న జర్పుల శ్రీవల్లి నిన్న ద:16/10/2025 ఉదయం సెకండ్ ఫ్లోర్ నుంచి క్రింద పడి చావుబతుకులో కొట్టుమిట్టాడుతుంది, కనీసం ట్రీమెంట్ గురించి పట్టించుకోకుండా గవర్నమెంట్ హాస్పిటల్ లో వదిలేసి వెళ్ళిపోయారు ,సంభందిత అధికారులు గానీ కళాశాల ప్రిన్సిపాల్ గాని తిరిగి చూసే నాధుడు లేరు, తల్లిదండ్రులు రోజువారి కూలికి వెళ్తే గాని కాలం గడవదు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ఏమీ జరిగిందో ఎంక్వైరీ కమిటీ వేసి సంబధిత అధికారుల మీద చర్యలు తీసుకోవాలని, చావు బతుకులులో ఉన్న అమ్మాయికి మెరుగైన వైద్యము అందించి శ్రీవల్లి జర్పుల ప్రాణం కాపాడాలని తల్లిదండ్రులు నోరుబాదు కుంటున్నారు.



# రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

### నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ, ఎల్లో సింగం

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-3 కార్యాలయం పటమట నందు సర్కిల్-3 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 30 కేసులపై విచారణ జరిపి వారికి %=౦%.9540/- రూపాయలు జరిమానా విధించారు.

# ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించండి

-రూల్ ఆఫ్ రిజర్వేషన్ను నిక్కచ్చుగా పాటించండి
-ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపండి
-అలసత్వం వహిస్తే ఉపేక్షించం
-సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలకు చేరువ చేయండి
-దళితులను అవమాన పరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు
-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్

**చిత్తూరు (ఎల్లో సింగం)**
ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలనీ.., వారికి సంబంధించిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార మార్గాన్ని చూపాలనీ జిల్లా యంత్రాంగానికి సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్. అలసత్వం వహిస్తే ఉపేక్షించేదేలేదని వారు హెచ్చరించారు.చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన డి.వి.యం.సి. సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ హాజరై, దళితుల సమస్యలకు సంబంధించిన పలు అంశాలను సుదీర్ఘంగా లోతుగా చర్చించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ను నిక్కచ్చుగా పాటించాలని ఆదేశించారు.పల్లె ప్రాంతాలలో నివాసముండే ప్రజలు,ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు వివక్షతకు గురవుతూ.ఇప్పటికీ అంటరాని వారిగా చూడబడుతున్నారనీ. దళితులకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ.దళిత సంఘాల నేతలు డి.వి.యం.సి.మీటింగ్లో లేవనెత్తిన అంశాలను సావధానంగా విన్న ఎంపీ , జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఇందుకు సానుకూలంగా స్పందించారు.రాజ్యాంగబద్ధంగా. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ. అస్పృశ్యతకు తావు లేకుండా పాలన చేస్తున్న ఎన్డీఏ సర్కార్ హయాంలో .., ఇలాంటి పోకడలు మంచిది కాదని, మరి ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వీటిని ఉపేక్షించవద్దని,దళితులను అవమాన పరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని జిల్లా యంత్రాంగాన్ని హెచ్చరించారు.
అదేసమయంలో బాధితులు కూడా సరైన ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పించి న్యాయాన్ని పొందాలని తెలియజేశారు.
తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్సీ, ఎస్టీలు చట్టపరంగా. పోలీసు శాఖ, లేదా. జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడంలో ఎక్కడ వెనకాడ వద్దంటూ హితబోధ చేశారు.
ఇక పోతే సిబిల్ స్కోర్ పేరుతో దళితులకు రుణాలను మంజూరు చేయకుండా జాప్యం చేయవద్దని ఎంపీ దగ్గుమళ్ళ , ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బ్యాంకర్లను కోరారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసి దళితులకు బాసటగా నిలవాలన్నారు. డి.వి.యం.సి. సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండా ప్రకారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, చర్చించారు. పెండింగ్లో ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు.
అంతేకాకుండా జరగబోయే డీ.వి.యం.సి.సమావేశం




సమయానికి ఎస్సీ ఎస్టీల సమస్యలకు పరిష్కార మార్గాలని చూపి.అందుకు సంబంధించిన డేటాను సభ మందు ఉంచేందుకు సన్నద్ధం కావాలని, ప్రతి అంశం పై అవగాహనతో ఉండాలని చెప్పారు.
ప్రజా సంక్షేమం కోరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ప్రవేశపెట్టిన అభివృద్ధి,
సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలకు చేరువ చేసి , ఎస్సీ ఎస్టీ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడాలని ప్రభుత్వ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.
అదేవిధంగా సంక్షేమ పథకాలను ఎస్సి, ఎస్టిలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
జిల్లాలో ఎస్సీ కాలనీలకు సంబంధించి, స్మశాన వాటికల అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి 10 లక్షలు,జడ్పీ నిధుల నుంచి 20 లక్షల సహాయాన్ని అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్.డివిఎంసి సభ్యులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలను సందర్శించి.., సమస్యలను గుర్తించినచో తమకు నివేదికలు నాకు అందజేయాలన్నారు.
కాణిపాకం ఆలయము నందు శానిటేషన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది పై పలు ఫిర్యాదులు అందయని, విచారణ అధికారిగా చిత్తూరు ఆర్డీవో రెండు రోజులలో నివేదికలను అందజేస్తారనీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపీ, ఎమ్మెల్యేలకు తెలియజేశారు.
త్వరలో గాంధీ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని చిత్తూరు ఎమ్మెలే గురుజాల జగన్ మోహన్ తెలియజేశారు.
ఎస్సీ ,ఎస్టీ, అత్యా నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందనీ చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలమనేర్ ఆర్డీవో భవాని, నగిరి ఆర్డీవో అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగిరి డిఎస్పీలు అలాగే డివిఎంసి సభ్యులు బి మునీంద్ర నాయక్, వి రాజ్ కుమార్, టి వరలక్ష్మి, జీవి రమణ, సింహం పత్రిక , ఎం శేషాద్రి, కే శంకర్, ఎస్ మునుస్వామి, విజయ భాస్కర్ ,దామోదరం, రఘురాం, ఎస్ రవి, ఏ కుమార్, సారథి, గిరిజన సంక్షేమ అధికారి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు,

# సమీక్షా సమావేశంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి (ఎల్లో సింగం)**
శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులపై సమీక్షా సమావేశంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సంబంధిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్దం అవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా మరియు రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, AECOM సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# న్యూయార్క్ యూఎన్ జనరల్ అసెంబ్లీ నుంచి వచ్చిన ఎంపీ భరత్‌కు ఘన స్వాగతం

**విజయనగరం, ఎల్లో సింగం**
న్యూయార్క్లో జరిగిన యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ (ఐక్యరాజ్యసమితి) సమావేశంలో భారతదేశం తరపున ప్రతినిధిగా పాల్గొని విశాఖపట్నానికి చేరుకున్న ఎంపీ శ్రీ భరత్ ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు. చంద్రశేఖర్ రావు ఘనంగా అభినందించారు.
ఈ సందర్భంగా రాయవరపు. చంద్రశేఖర్ రావు ఎంపీ భరత్‌కు అభినందిస్తూ,దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికపై నిలబెట్టిన భరత్ కృషిని ఆయన ప్రశంసిస్తూ, యువ నాయకుడిగా ఆయన చూపుతున్న ప్రజా సేవా ధృక్పథం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మండల పార్టీ సెక్రెటరీ జూత్తాడ రామసత్యం, వినాయకపల్లి సర్పంచ్ సన్యాసినాయుడు, గోపాలపల్లి సర్పంచ్ మహేష్ టీడీపీ నాయుకులు కార్యకర్తలు .స్థానిక ప్రజాపతినిధులు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.



# చిట్వేల్‌లో భారీ వర్షం విజృంభణ రహదారులు చెరువులుగా మారిన దృశ్యం



**చిట్వేల్ అక్టోబర్17 (ఎల్లో సింగం ప్రతినిధి)**
చిట్వేల్ మండలంలో టౌన్ పరిధిలో రాత్రి భారీ వర్షం కురిసి పట్టణంలోని రహదారులు నీటమునిగాయి. వర్షం కారణంగా గుడిసెలు, ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెంటర్, బజార్ ప్రాంతాల్లో వర్షపు నీరు చేరడంతో వాహనదారులకు సమస్యలు తలెత్తాయి.పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని నీరు బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు.

# మార్చి చివరి నాటికి 2300టిడ్కో ఇళ్లు.. లబ్ధిదారులకు ఇస్తాం

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ

**- చిన్మయనగర్ సమీపంలోని టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే**
**- సరైన సమాచారం ఇవ్వక పోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం**
**- పేర్లు, స్కీంలు మార్చే పరిస్థితి మా ప్రభుత్వంలో ఉండవన్న ఎమ్మెల్యే**





అనంతపురం(ఎల్లో సింగం ప్రతినిధి)
మార్చి చివరి నాటికి అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 2300టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగర శివారులోని చిన్మయనగర్ లో ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. మునిసిపల్, టిడ్కో, హౌసింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇళ్లను పరిశీలించారు. అధికారులు వీటిపై సరైన సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెప్పిన పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. దీనిపై ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు ఇప్పుడు జరిగేందుకు అవకాశం లేదని.. అలా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2019 నుంచి 24 వరకు జగన్ రెడ్డి టిడ్కో ఇళ్లను పూర్తిస్థాయిలో నాశనం చేశారన్నారు. 2014 నుంచి 19 మధ్య కాలంలో ఎంతవరకు ఇళ్ల నిర్మాణం జరిగిందో అక్కడే మొత్తం ఆగిపోయాయన్నారు. కనీసం ఒక డ్రైన్ వేయలేదని, ఒక కిటికీ కూడా కొత్తగా తగిలించలేదని విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మొత్తం 48 బ్లాక్ లతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని.. ఇందులో 27 బ్లాక్ లు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిందన్నారు. ఐదేళ్లపాటు లబ్ధిదారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, ప్రైవేటు రుణాలు కట్టలేక ఇబ్బందులు పడ్డారన్నారు. వారికి ఇళ్లు దక్కకపోగా.. అప్పుల పాలైన పరిస్థితి ఉందన్నారు. గతంలో వైసీపీ నాయకులు ఒక్కొక్కరితో 20 నుంచి 50 వేల రూపాయలు వసూళు ్లచేసినట్లు తెలుస్తోందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్మాణలు పునః ప్రారంభమయ్యాయి అన్నారు. మొత్తం రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి 5వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందన్నారు. గతంలో జగన్ రెడ్డి 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు పెట్టి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్నారు. ఈ నేపథ్యంలోనే కొంత ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అయినప్పటికీ 4500 కోట్ల రూపాయలు రుణాలు తీసుకొని ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలో 5100ఇళ్ల నిర్మాణం చేపట్టామని..ఇందులో 2300 ఇళ్లను మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. 1680 ఇప్పటికే పూర్తయ్యాయని.. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఇందు కోసం 68 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని... ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. వైసిపి హయాంలో అక్రమంగా ఇళ్లు తీసుకున్న వారికి రద్దు చేయబడుతాయని... 2014 నుంచి 19 మధ్య కాలంలో ఉన్న అసలైన లబ్ధిదారులకు ఇళ్లు కచ్చితంగా దక్కుతాయన్నారు. వైసిపిలో లాగా తాము పేర్లు, స్కీంలు మార్చే పరిస్థితి ఉండదని... ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలన్నీ కొనసాగుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మున్సిపల్ సూపర్డెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఏపీ టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధారాణి, ఇంజనీర్లు శేఖర్, అవినాష్, భారతి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా






చిట్వేల్ (ఎల్లో సింగం ప్రతినిధి)
అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ కార్యాలయం (డిఈ ఆఫీస్) వద్ద, శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలోజరిగింది. కార్మికులడిమాండ్లను న్యాయబద్ధంగా పరిష్కరించాలని, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, అలాగే ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణం ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కనపర్తి కిరణ్, జిల్లా అధ్యక్షులు శ్రీహరి తదితరులు నేరుగా వేతనాలు చెల్లిస్తే సంస్థకు సంవత్సరానికి 192 కోట్ల రూపాయల ఆదా అవుతుందని, వేతన వ్యత్యాసాలను సవరించి పీస్‌రేట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించడం ద్వారా సంస్థకు కూడా లాభమని పేర్కొన్నారు. పెన్షన్ హక్కు బిక్ష కాదు, అది ఉద్యోగుల హక్కు మాత్రమే అని వారు స్పష్టం చేశారు. 1.2.1999 తర్వాత నియామకం పొందిన కార్మికులు, ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలనిడిమాండ్ చేశారు. “ఎంఎల్ఏలు, ఎంపీలు రెండు మూడు పెన్షన్లు పొందుతుంటే, ఎందుకు కార్మికులకు హక్కుగా ఉన్న పాత పెన్షన్ ఇవ్వడం లేదు?” అని వారు ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వము గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూ విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 9-10-2025 విద్యుత్ సవరణ బిల్లు ను వ్యతిరేకించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 12 గంటల పని విధానం, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, మరియు విద్యుత్ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగుతుందని స్ట్రగుల్ కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళ మణి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎరుకల రెడ్డి, వి. సుబ్రహ్మణ్యం, రమేష్, సిహెచ్. నారాయణ, చంద్రరాజు, ఆనంద్, బాలకృష్ణ, సురేంద్ర, సుధాకర్, కులయప్ప, చైతన్య, నాగ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు రూ.1100 కోట్ల పరిహారం విడుదల

**-తొలిదశలోని 41.15 మీటర్ల కాంటూరు బాధితులకు అందనున్న సాయం**
**-నిధుల విడుదలలో కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి కీలక పాత్ర**
**-ఖర్చు చేయకపోతే నిధులు మురిగిపోతాయని కేంద్రం హెచ్చరిక**
**-లబ్ధిదారులతో సభ నిర్వహించాలని మంత్రి నిమ్మల యోచన**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. రాష్ట్ర ప్రభుత్వం వారి సహాయ, పునరావాస ప్యాకేజీ కోసం ఏకంగా రూ. 1,100 కోట్లను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం గతంలో అడ్వాన్సుగా ఇచ్చిన నిధులలో మిగిలి ఉన్న రూ. 1,800 కోట్ల నుంచి ఈ మొత్తాన్ని ప్రాజెక్టు ప్రత్యేక ఖాతాకు రాష్ట్ర ఆర్థిక శాఖ మళ్లించింది. ఈ నిధులు ప్రాజెక్టు తొలిదశలో 41.15 మీటర్ల కాంటూరు పరిధిలోని నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి దాదాపుగా సరిపోతాయని జలవనరుల శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరో రూ. 100 కోట్లు అందితే ఈ దశ చెల్లింపులు సంపూర్ణంగా పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు.

**కేంద్రం ఒత్తిడితోనే కదలిక**

నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ నిర్వాసితులకు చెల్లింపులు జరపడంలో జాప్యంపై కేంద్ర ప్రభుత్వం కొంతకాలంగా ఒత్తిడి తెస్తోంది. ఈ నెల ఆరంభంలో ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ అంశంపై తీవ్రంగా చర్చ జరిగింది. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను నిర్ణీత సమయంలో ఖర్చు చేయకపోతే అవి మురిగిపోయే ప్రమాదం ఉందని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో, చెల్లింపుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మంత్రి పాటిల్ రాష్ట్ర అధికారులను ఆదేశించారు.

ఈ సమాచారాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం తక్షణమే స్పందించింది. దీని ఫలితంగానే రాష్ట్ర ఆర్థిక శాఖ మంగళవారం రూ. 1,100 కోట్లను విడుదల చేసింది. కాగా, గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దాదాపు రూ. 1,000 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈసారి కూడా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేసి, వారితో కలిసి ఒక సభను నిర్వహించాలని మంత్రి నిమ్మల రామానాయుడు భావిస్తున్నట్లు సమాచారం

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in